పేదలకు అండగా రోటరీ క్లబ్



నవ తెలంగాణ-ములుగు

పేద కుటుంబాలకు రోటరీ అండగా నిలుస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు ఏనుగు బాపురెడ్డి అన్నారు. మంగళవారం ములుగు మండలం చిన్న తిమ్మాపూర్ లో పంచాయతీ కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, నాయకులు మహేష్, శ్రీనివాస్, అసిస్టెంట్ గవర్నర్ కరుణాకర్ రెడ్డి, కోశాధికారి నరసింహారెడ్డి, సభ్యులు సాయి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చిరంజీవి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 4 జనవరి 2023



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన లింగని రాములు(66) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి, జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం, సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, ఉపసర్పంచ్ స్వామి, రైతు బంధు సమితి అధ్యక్షులు జాలని బాలనర్సయ్య, అత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ సంజీవయ్య, నాయకులు పోయిల మల్లేశం, తోట గంగాధర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జయరాం,చాట్లపల్లి బాలనర్సయ్య, నర్సింలు, కృష్ణ తదితరులున్నారు.

6న ఉపన్యాస పోటీలు

నవ తెలంగాణ-సిద్దిపేట

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 6న జరిగే జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలకు యువతీ, యువకులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి, కార్యక్రమ నిర్వహణ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ 15-29 సంవత్సరాల వయసుగల వారూ నెహ్రూ యువ కేంద్ర సిద్దిపేట జిల్లా యువజన అధికారి కార్యాలయంలో, 9963056730 ఫోన్ లకు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇక్కడ మొదటి స్థానంలో నిలిచిన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని, అక్కడ మొదటి స్థానంలో నిలిచినవారు రాష్ట్రం తరఫున జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పార్లమెంటు సెంట్రల్ హాల్ లో మాట్లాడడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు. ఆసక్తిగలవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూతన వైద్యాధికారిగా డాక్టర్ రాధాకిషన్



నవతెలంగాణ-తొగుట

నూతన వైద్యాధికారిగా ఆర్.రాధాకిషన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య అధికారిగా ఆర్.రాధాకిషన్ నియమితులయ్యారు. గతంలో పని చేసిన డాక్టర్ శృతి శ్రీనివాస్ పీజీ చదువుల నిమిత్తం ఆస్ట్రేలియా వెళ్లారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, వైద్య సిబ్బంది కవిత తదితరులు ఉన్నారు.

15, 16న కబడ్డీ టోర్నమెంట్



నవ తెలంగాణ-కొండపాక

సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అనుబంధంతో దుద్దెడ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16వ తేదీల్లో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన దుద్దెడ కబడ్డీ గ్రౌండ్‌ను పరిశీలించారు. క్రీడాకారులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. దుద్దెడ కబడ్డీ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిన్ననర్సు కరుణాకర్, జాయింట్ సెక్రటరీ కిషన్,పల్లె స్వామి కోశాధికారి కాటపాక సంపత్, కార్యనిర్వహణ కార్యదర్శులు- కొమ్ము లక్ష్మణ్ కరుణాకర్ పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో పాడి గేదె మృతి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

కరెంటు షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల గ్రామంలో జరిగింది. రైతు సంధిరెడ్డి కిష్టారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... తన వ్యవసాయ పొలం వద్ద రోజులాగే మంగళవారం కూడా గేదెకు నీళ్ల పెడదామని తీసుకువెళ్లాడు. పొలంలో నీళ్ల తాగుతుండగా పక్కనే గల ట్రాన్స్‌ఫార్మర్ అర్త్ తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఇటీవలే ఈ గేదెను రూ.80 వేలకు కొనుగోలు చేశారు. బాధితుడికి ఆర్థిక సాయం చేయాలని కోరారు.

రక్తదానం గొప్పది



నవ తెలంగాణ-రాయపోల్

రక్తదానం మహాదానమని రాయపోల్ పోలీస్ కానిస్టేబుల్ మహేశ్వర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర సమయంలో బాబుకి బి పాజిటివ్ రక్తం అవసరం ఉందనగానే ఆయన వెళ్లి రక్తదానం చేశారు. హుస్నాబాద్ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన చిన్నబాబు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అతనికి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమైంది. సమాచారం అందిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం జరిగిందన్నారు. పేషెంట్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి









నవ తెలంగాణ -గజ్వేల్

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అన్నారు. బహుజన సమాజ్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో భారతదేశ సామాజిక పరివర్తనోద్యమ పితామహురాలు సావిత్రీబాయి పూలే 192వ జయంతి నిర్వహించారు. గజ్వేల్ పట్టణ కేంద్రంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు కాటికెలా ఓం ప్రకాశ్, సంఘటన మంత్రి బాగనోల్ల రామచంద్రం నియోజకవర్గ ఇంచార్జ్ కొండనొల్ల నరేష్, నియోకవర్గ అధ్యక్షులు గూడూరి కరుణాకర, ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం, ప్రధాన కార్యదర్శి మొండి కరుణాకర్ , పట్టణ అధ్యక్షులు కోట మహేందర్, జగదేవ్ పూర్ మండల్ అధ్యక్షులు కర్రే అశోక్, కుకునూరుపల్లి మండల్ అధ్యక్షులు ఆశని కనక ప్రసాద్, రబ్బానీ నియోజకవర్గ నాయకులు కుకునూరుపల్లి మండల్ ప్రధాన కార్యదర్శి అనిల్, నాగరాజ్, గణేష్, నవీన్, వంశీ , రాజు , ప్రసాద్, ప్రశాంత్, సభ్యులు వివిధ మండల కమిటీ నాయకులు సెక్టార్ కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే 192వ జయంతి సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఓఎస్డీ బాలరాజ్, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చౌడు చెర్ల జయపాల్ రెడ్డి, నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, టీఎస్ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉల్లి మల్లయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, ఆరె శ్రీనివాస్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, లింగాల నర్సింలు, దేవులపల్లి కిషన్, దేవులపల్లి నితిన్, కందికట్ల సామెల్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్: భారతీయ తొలి ఉపాధ్యాయురాలు, కవి, సామాజిక విప్లవకారిని, రచయిత, క్రాంతిజ్యోతి మాతా సావిత్రీ బాయిపూలే 192వ జయంతిని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ఆధ్వర్యంలో గజ్వేల్ ఎస్టీ హస్టల్ విద్యార్థుల సమక్షంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో శంకర్, విద్యార్థినులు రమ, శ్యామల, మమత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మద్దూరు: మండలం వల్లంపట్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. కో-ఆపరేటివ్ సొసైటీ జిల్లా డైరెక్టర్ ఆలేటి యాదగిరి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వేల్పుల విజయ్, తుమ్మలపల్లి శ్రీనాథ్, వేల్పుల పవన్, వంగపల్లి బిక్షపతి, గుండెగోని మల్లేశం, వేణు, చిన్న రాములు, చంద్రం, ఆంజనేయులు, యాదగిరి, రామ్ రెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం హుస్నాబాద్ మండలం పోతారంఎస్ గ్రామంలో గల మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్సి పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం, సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఉపాధ్యాయులకు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోతారం ఎస్ సర్పంచ్ బత్తిని సాయిలు, ఎంపీటీసీ బొమ్మలని శ్రీనివాస్, జిల్లెల్లగడ్డ సర్పంచ్ స్వరూప , ఎంపీడీవో కుమారస్వామి, ఉపాధ్యాయులు, కార్యదర్శి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-సిద్దిపేట : భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని పీడీఎస్‌యూ నేతలు డిమాండ్ చేశారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీడీఎస్‌యూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్, సహాయ కార్యదర్శి ప్రదీప్, కాలేజీ అధ్యక్షుడు రాఘవపూర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్నకోడూరు: భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. సావిత్రీబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, రైతు బంధు సమితి సభ్యులు మేడికాయల వెంకటేశం, స్థానిక సర్పంచ్ కాముని ఉమేష్, సొసైటీ చైర్మన్ కనకరాజు, ఎంపిటిసి పానుగంటి శారద రమేష్, విఠలాపూర్ సర్పంచ్ నవీన్, భారాస నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు దాత రుక్మన్నగారి సుధాకర్‌రెడ్డి సహకారంతో టై, బెల్టులు, ఐడీ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. అంతకుముందు పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్పంచ్ భాగ్య బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, ఎస్ఎంసి చైర్మన్ బాబు, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, విద్యా వలంటీర్లు, విద్యార్థులు తదితరులున్నారు.

నవతెలంగాణ-తొగుట: భారత సామాజిక ఉద్యమకారిని, దేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి అని దళిత బహుజన ఉద్యమ జిల్లా నాయకులు చందారాజు అన్నారు. మంగళవారం మండలంలోని చందాపూ ర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.





కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర్, ఉపాధ్యాయులు అరుణశ్రీ, గంగ, సతీష్‌కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-కొమురవెల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాలలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీపీఎం కార్యాలయంలో సర్పంచ్ తాడూరి రవీందర్, రసులాబాద్ పాఠశాలలో సర్పంచ్ స్వామి, అయినాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సాంస్కృతిక కళాసారధి పిన్నింటి రత్నం సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు పలువురు నాయకులు పాల్గొన్నారు.









విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

'విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తోంది. మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం. విద్యార్థులకు కావాల్సిన మెరుగైన సౌకర్యాలు అందిస్తాం' అని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. దుబ్బాక మండలం హబ్సీపూర్‌లో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూమ్స్ తిరుగుతూ హాస్టల్లోని సమస్యలను నేరుగా విద్యార్థులను అడిగి



తెలుసుకున్నారు. లైబ్రరీ, 4 అదనపు తరగతి గదులు, వాటర్ హీటర్ సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనె కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విద్యార్థుల సమస్యలు తీర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులంతా వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యాబోధన పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉమ్మడి మెదక్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ బి ప్రభాకర్, దుబ్బాక జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ ఆస్క శ్రీనివాస్, పీఆర్ఏఈ రిజ్వాన్, ఎంఈవో జోగు ప్రభుదాస్, ఎంపీడీఓ భాస్కర శర్మ, జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ఎంపీఓ నరేందర్ రెడ్డి, సిబ్బంది, తదితరులున్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మహిళ మృతి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి(పీటీ) గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మరాజ్‌పల్లికి చెందిన బాషబోయినతేజశ్రీ(19) అదే గ్రామానికి చెందిన యశ్వంత్‌రెడ్డి రెండు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. వారి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో గత సంవత్సరం అక్టోబర్‌లో ఇంటి నుంచి వెళ్లిపోయి నాచారం దేవాలయంలో వివాహం చేసుకున్నారు. రక్షణ కోసం తూప్రాన్ డీఎస్పీని ఆశ్రయించారు. తూప్రాన్‌లోనే ఇంటిని కిరాయికి తీసుకుని కాపురం పెట్టారు. మరుసటి రోజే యశ్వంత్‌రెడ్డి కంపెనీకి వెళ్లొస్తానని చెప్పాడు. తిరిగి రాలేదు. దీంతో తేజశ్రీ తూప్రాన్ పోలీసులను ఆశ్రయించింది. అనంతరం మనోహరాబాద్‌లో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యశ్వంత్‌రెడ్డి, అతని తల్లిదండ్రులపై కేసు నమోదు చేశారు. తనను ప్రేమించి పెళ్లి చేసుకుని మోసం చేశాడని మనస్థాపానికి గురైన తేజశ్రీ నవంబర్ 18న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతోంది. మంగళవారం తేజశ్రీ మృతి చెందింది. ఆమె మృతదేహానికి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ నాయకులు కొట్లా యాదగిరి, దాసరి నరేస్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తేజశ్రీ



మృతదేహాన్ని యశ్వంత్‌రెడ్డి నూతనంగా నిర్మిస్తున్న ఇంటి వద్ద వేసి ఆందోళన చేపట్టారు. తూప్రాన్ సీఐ శ్రీధర్, తూప్రాన్ ఎస్ఐ సురేష్‌బాబు, మనోహరాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి, వెల్దుర్తి ఎస్ఐలు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. యశ్వంత్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నట్టు సీఐ శ్రీదర్ చెప్పడంతో నిరసన విరమించి అంత్యక్రియలు చేపట్టారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ కలెక్టరేట్ ముట్టడి



నవ తెలంగాణ-కొండపాక

సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. స్థానికంగాలేని వార్డెన్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏ హాస్టల్లో కూడా విద్యార్థులకు భోజనం సరిగా పెట్టడం లేదన్నారు. జిల్లాలో విద్యార్థులు తక్కువ ఉన్నారని హాస్టళ్లను మూసి వేయడం జరుగుతోందన్నారు. వాటిని తిరిగి ప్రారంభించాలన్నారు. అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకుల హాస్టళ్లకు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనం నిర్మించాలన్నారు. జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్స్, వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట అధ్యక్షులు మరియు కార్యదర్శి రెడ్డమైన అరవింద్ దాసరి ప్రశాంత్ కొండం సంజు రంజిత్ రెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి నవీన్ నాయకులు మధు సంతోషం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకశక్తిని వెలికితీయాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

విద్యార్థుల్లోని సజనాత్మకత శక్తిని వెలికితీయడానికి పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీపీ తలారి కీర్తన అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన చేసే సమయంలో టీచింగ్ లర్నింగ్ మెటీరియలే కీలక పాత్ర అన్నారు. పిల్లలలో ఉన్న సజనాత్మకతను వెలికితీయడానికి వినూత్న కార్యక్రమాలు అవసరమని వాటి ద్వార పిల్లను పాఠం వైపు ఆకర్షించడం సులభమౌతుందని అన్నారు. కరోనా కారణంగా చాల మంది పిలులు చదువులో వెనుకబడిపోయారని వారికోసం బోధనోపకరణాలను ఉపయోగించి ఉపాధ్యాయులు పిల్లలకు ఆసక్తిగా బోధన చేయాలని సూచించారు. అనంతరం అన్ని పాఠశాలలకు సంబధించిన ఉపాధ్యాయులు తీసుకువచ్చిన ప్రెజెంటేషన్ను ఆసక్తి గా తిలకించారు. అనంతరం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసి సిద్దప్ప, మల్లన్న ఆలయ చైర్మన్ బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు రమేష్, అశోక్, రంగారావు, స్వరూపరాణి, హనుమంతరెడ్డి, త్రివిక్రమశర్మ, ఎస్ఎంసీ చైర్మన్ మంకాల సతీష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సేవారత్న అవార్డు అందుకున్న మేకల కనకయ్య



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలం పాములపర్తి గ్రామ మాజీ సర్పంచ్, సామాజిక సేవకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల కనకయ్య ముదిరాజుకు ప్రముఖ వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ప్రముఖ కవి, జర్నలిస్టు సతీష్‌చందర్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరి శంకర్, సూరంపల్లి సుజాత, పసునూరి రవీందర్ చేతుల మీదుగా సేవారత్న అవార్డును అందజేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మహాజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవారత్న అవార్డు ప్రదానం, సన్మాన కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. సేవారత్న అవార్డు అందుకున్న కనకయ్య ముదిరాజ్‌ను పలువురు అభినందించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు కొండ ప్రశాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇంటికో ఉద్యోగం అని ప్రజలని మభ్య పెట్టి పేద ప్రజల ఓట్లతో గెలిచి, ఉద్యోగాలు అడిగితే, నిరుద్యోగులపై అక్రమ కేసులు పెట్టించడం సిగ్గుచేటని అన్నారు. నిరుద్యోగులపై ఏమైనా చిత్త శుద్ధి ఉంటే లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్ లకు తక్షణమే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

బోధనాభ్యసన సామగ్రి పంపిణీ



నవతెలంగాణ-తొగుట

బోధనాభ్యసన సామగ్రిని పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ యాదవరెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గురువారం రోజున మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులచే తయారు చేయబడిన (టిఎల్ఎం) బోధనాభ్యసన సామగ్రితో మేళా ఉదయం 9.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించ బడుతుందని తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-దౌల్తాబాద్


పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులుగారి నవీన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి దేవకిదేవి, డివిజనల్ పంచాయతీ అధికారి వేదవతిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బరిగే నర్సింలు, నాయకులు లక్ష్మణ్, వెంకట్ రాజిరెడ్డి, రాజేందర్ రెడ్డి, సంతోష్, రచ్చ బాలు, ఎల్లేశ్, ఫణీందర్, వేణు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

సీపీ శ్వేతను మంగళవారం సిద్దిపేట కమిషనరేట్‌లో మంగళవా రం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగంపల్లి ఐలయ్య పాల్గొన్నారు.



మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మెకానికులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని మెకానికులకు ఆటోనగర్ నిర్మించేందుకు స్థలం కేటాయించిన సందర్భంగా మంత్రి హరీశ్‌రావుకు వారు ధన్యవాదాలు తెలిపారు. పట్టణ మెకానిక్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు బూడిదిపాడు గ్రామం 83 సర్వే నెంబర్‌లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆటోనగర్ కోసం కేటాయించారు. దీంతో రాష్ట్ర ఆరోగ్య మరియు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును, శాసనసభ్యులు మాణిక్‌రావును, పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్‌లను మెకానికులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. తమ సమస్యలను గుర్తించి సత్వరమే స్పందించినందుకు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ తవీర్, మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్, బీజీ సందీప్, మెకానిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

సాహిత్యభిమానులకు కవి సమ్మేళన ఆహ్వానం



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఉమ్మడి మెదక్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జనవరి 8న (ఆదివారం) రామచంద్రాపురం పట్టణంలోని మండల కార్యాలయంలో కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పద్మశ్రీ మాట్లాడుతూ.. ఈ కవి సమ్మేళన కార్యక్రమంలో పుస్తకావిష్కరణ, కవితా సమ్మేళనం, పురస్కార ప్రదానాలు ఉంటాయని అన్నారు. జనవరి 8న జరుగు సమ్మేళనానికి సాహిత్య అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు శ్రీ ఆచార్య వేణు, శ్రీ ఆచార్య రావికంటి వసునందన్, అంజయ్య గౌడ్, కృష్ణమూర్తి తదితరులు విచ్చేస్తారన్నారు.



మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శివ శంకర్ రావు

నవతెలంగాణ-హత్నూర

ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు బీఆర్ఎస్‌కేవీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.వి శివశంకర్‌రావు మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వ కలిసి పూలమాల, శాలువాతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రజా సమస్యల పరిష్కారమే నవతెలంగాణ లక్ష్యం

నవతెలంగాణ-న్యాల్‌కల్

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నవతెలంగాణ పత్రిక ముందుకుసాగుతున్నదని జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, హద్నూర్ ఎస్సై వినయ్‌కుమార్ అన్నారు. హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో నవతెలంగాణ-2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీఐ, ఎస్సై చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలికి తీయడంతో పాటు వాటి పరిష్కారానికి నవతెలంగాణ పత్రిక కృషి చేస్తుంటుందని కొనియాడారు. అనంతరం నవతెలంగాణ రిపోర్టర్ సిద్దు స్టేషన్‌లో స్వీట్లు పంచారు. ఇంటిలిజెన్స్ నారాయణ, మండల మైనారిటీ నాయకులు మకుసూద్, యువకులు రామతీర్థం నాగేందర్, సందీప్ ఉన్నారు.



చదువుతోపాటు ఇతర రంగాల్లో నైపుణ్యం సాధించాలి

నవతెలంగాణ-రామచంద్రాపురం

విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాల్లో సైతం నైపుణ్యం సాధించాలని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి టిఎల్ఎం మేళాలో భాగంగా తొలిమెట్టు(ఫౌండషనల్ లిటరసీ అండ్ న్యూమెరసీ) అనే కార్యక్రమాన్ని రామచంద్రాపురం డివిజన్‌లోని ఓల్డ్ రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ జెమినీకుమారీతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ, ప్రైమరీ స్కూల్ వారు ఏర్పాటు చేసిన, ఉపాధ్యాయులు తయారు చేసిన పలు పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు.



బోధనోపకరణాల ప్రదర్శన

నవతెలంగాణ-మునిపల్లి

తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశలో భాగంగా సంగారెడ్డి జిల్లా, మండల కేంద్రమైన మునిపల్లిలో మంగళవారం నాడు బోధనోపకరణాల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధనోపకరణాలను తయారు చేశారు. అంతారం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు బాల్ రాజ్, ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖంరోద్దీన్ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ ఉపాధ్యక్షులు ఖంరోద్దీన్ మండల విద్యాధికారి దశరథ్ నోడల్ అధికారి కృష్ణయ్య ఆయా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ వెంకటేశ్వరరావు జయసుధ, అష్టావధాని అవుసుల భానుప్రకాష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విచ్చలవిడిగా వ్యర్థాల విడుదల

- **పట్టించుకోని పీసీబీ అధికారులు**

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని బొంతపల్లి పారిశ్రామిక వాడలోని పరిశ్రమల్లో కాలుష్య వ్యర్థ జలాలు విచ్చలవిడిగా వదిలిపెడుతున్నారని.. అయినప్పటికీ పీసీబీ అధికారులు పట్టించుకోవడం లేదని జిల్లా రైతు సంఘాల సమైక్య ఉపాధ్యక్షుడు మద్దుల బాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ పరిశ్రమల నుంచి వదిలి పెడుతున్న కాలుష్య వ్యర్థ జలాలు గుమ్మడిదల గ్రామ పంచాయతీ పరిధికి రావడంతో వ్యవసాయ ఆధారిత గ్రామం పొల్యూషన్ బారిన పడుతున్నదన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పీసీబీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వ్యర్థ జలాలను వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సావిత్రి బాయి ఫూలే స్ఫూర్తితో

మహిళల రక్షణకు పోరాడుదాం



















నవతెలంగాణ-సంగారెడ్డి

చదువుల తల్లి, భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫూలే ఆశయ స్ఫూర్తితో మహిళల రక్షణ, వారికి 33 శాతం రిజర్వేషన్లు సాధించ దానికి మహిళలందరూ పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు పిలుపునిచ్చారు. సావిత్రి బాయి ఫూలే జయంతి సందర్భంగా స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9వ యేటనే జ్యోతీరా వుతో సావిత్రిబాయి ఫూలే వివాహమైందన్నారు. అయిన ప్పటికీ భర్త ప్రోత్సాహంతో ఆమె పూర్తి విద్యావంతు రాలైందన్నారు. కాగా జ్యోతీరావుపూలే పూనేలో తొలి బాలికా పాఠశాలను ప్రారంభించగా.. మొట్టమొదటి ఉపాధ్యాయు రాలిగా సావిత్రీ బాయి నియమితులయ్యారని గుర్తు చేశారు. అన్ని సామాజిక వర్గాలు సావిత్రీబాయి దంపతుల ను గృహ బహిష్కారానికి గురిచేయగా.. మహిళా సేవామం డల్ అనే మహిళా సంఘాన్ని సావిత్రీబాయి స్థాపించా రన్నారు. అనాథలుగా మారుతున్న శిశువుల కోసం 'సత్యసో ధక్ సమాజ్' స్థాపన శరణాలయాన్ని స్థాపించారన్నారు. దిక్కు లేని స్త్రీలకు, పిల్లలకు సావిత్రీబాయి ఇల్లే ఒక పునరావాస కేంద్రంగా మారిపోయిందన్నారు. క్షురకులను చైతన్యపర్చి వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ వారి తో సమ్మె చేయించారని గుర్తు చేశారు. ఆనాడు జరిగిన దోపిడీపై తన ప్రాణం ఉన్నంతవరకు పోరాటం చేసిందని కొనియాడారు. ప్రస్తుతం దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా.. మహిళల రక్షణ కోసం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు సాధించడానికి సావిత్రిబాయి ఫూలే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం, సాయిలు జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, బాలరాజ్ మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి ఫూలే 192వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అడ్వకేట్ లక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు అడ్వకేట్ లక్ష్మి మాట్లాడుతూ.. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. స్త్రీ వివక్ష పైన పోరాటం చేసి మహిళల హక్కుల కోసం నినదించి వారికి అండగా నిలిచిందని సావిత్రి బాయి ఫూలేను కొనియాడారు. 1848 జనవరి 1న పూణేలో మొట్ట మొదటగా బాలికల పాఠశాలను ప్రారం భించి బాలికలకు విద్య నేర్పిన మొదటి మహిళా గురువు అని కొనియాడారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు కృషి చేశారన్నారు. కాగా నేటికీ దేశంలో మహిళలు విద్యకు సామాజిక గౌరవాలకు దూరంగా ఉన్నారన్నారు. సాంప్రదాయాల పేరుతో, కట్టుబాట్లతో మహిళలను సమాజానికి దూరంగా ఉంచుతున్నారని అన్నారు. సావిత్రిబాయి ఫూలే పోరాట స్ఫూర్తితో విద్యా సామాజిక హక్కుల పోరాటం కొనసాగించాలన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులందరూ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్, నాయకులు సాయి, అఖిల, శ్రీవాణి, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఫూలే 192వ జయంతి సందర్భంగా పులిమామిడి రాజు అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభలో మరియు సంగారెడ్డి పట్టణ ప్రధాన కూడలిలో ఆమె విగ్రహానికి పులమాలతో నివాళ్లర్పించారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మందుల వరలక్ష్మీ, జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ భాస్కర్, మన్నే మల్లేశం, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర, ఆర్గాని సర్ సుధాకర్, సదాశివపేట కన్వీనర్ అశోక్, సంగారెడ్డి కన్వీనర్ యాదగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సావిత్రిబాయి ఫూలే విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్, పంబాల దుర్గ ప్రసాద్, అశోక్, సీనియర్ నాయకుడు నాగయ్య, కాశపాక ఇమ్మయ్య బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షుడు సజ్జాద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, సహా కార్యదర్శి శ్రీకాంత్, సాయి వరాల తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎలక్ట్రిసిటీ బోర్డ్ కార్యాలయం ప్రాంగణంలో గల సావిత్రిబాయి ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ నాయకులు బి మానయ్య , సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట హరి హరికిషన్, గంజి జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : సావిత్రిబాయి ఫూలే మహిళా ఉద్యమ సామాజిక సంఘసంస్కర్తగా పేరుపొందిన మహోన్నత మహిళ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. మంగళవారం సావిత్రిబాయి ఫూలే జయంతి పురస్కరించుకొని పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో ఆయన నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాటాడుతూ.. మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారని చెప్పారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల అభివృద్ధికి కృషి చేశారన్నారని అన్నారు. వార్డు సభ్యులు మురళీ, వెంకటేష్, రాజ్ కుమార్, శ్రీను, విష్ణు, అనిల్, వెంకటేష్, మహమ్మద్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : కొండాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ, కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు రామచందర్, బాబురావు, నాగరాణిలు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల మహిళల కోసం ఎన్నో అవమానాలను ఎదుర్కొని.. అన్యాయాల పైన, అంటరానితనం కుల నిర్మూలన, వితంతు వివాహాలను లాంటి వాటిపై పోరాడిందన్నారు. నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సావిత్రిబాయి ఫూలే పోరాట స్ఫూర్తితో విద్యార్థి లోకం పోరాటాలకు సిద్ధం కావా లని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల నాయకులు సత్యం, ఆనంద్, అనిల్, ప్రమోద్, అర్జున్, అర్చన, ప్రవీణ, జ్యోతి తదితరులు ఉన్నారు.

హత్నూర : మండల పరిధిలోని దౌల్తాబాద్, గుండ్లమాచునూర్, ముచ్చర్ల, నాగుల్ దేవులపల్లి, తదితర గ్రామాల్లోని దళిత సంఘాల ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి ఫూలే 192వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ.. ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణ సాంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి ఫూలే పాఠశాలలను ప్రారంభించి.. మహిళలకు చదువు నేర్పిన గొప్ప సామాజిక వేత్త అని కొనియాడారు. మహిళల హక్కుల సాధన కోసం కీలక పాత్ర పోషించిన ఆమె అడుగుజాడల్లో నేటి మహిళలు ముందుండాలన్నారు.దళిత సంఘం నాయకులు బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి శాంతయ్య, సర్పంచ్ బాయికాడి, సుధాకర్, సోషల్ మీడియ ఇంచార్జ్ కర్రే నగేష్ మల్లేష్, అశోక్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దత్త గౌడ్, పాముల భాస్కర్, శంకరయ్య అశోక్, గంగయ్య సత్తయ్య, ప్రభాకర్. నందు. కిరణ్. తదితరులు పాల్గొన్నారు.

కంగ్టి : చదువుల తల్లి సావిత్రి బాయి ఫూలే 192వ జయంతిని మండలం కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈసందర్భంగా కేవీపీఎస్ మండలా ధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ.. ఆడపిల్ల చదువు కోసం సావిత్రి బాయి నిరంతరం పోరాడిందన్నారు. కేవీపీఎస్ సహాయ కార్యదర్శి సిద్ధు, సుమంత్, యేషప్ప తదితరులు పాల్గొన్నారు.

మనూర్ : మండలంలోని కంలపూర్, మనూర్, బొరంచ, మయికోడ్ తదితర గ్రామాల్లో మంగళవారం సావిత్రి బాయి ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి ఫూలే ఆశయ సాధనకు ఆమె అడుగు జాడలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పలువురు సూచించారు.

ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-కోహీర్

కోహీర్ ప్రభుత్వాసుపత్రి శిథిలావస్థకు చేరుకోవడంతో ఇటీవల మంత్రి హరీశ్‌రావు పర్యటనలో ఆసుపత్రి భవన నిర్మాణం కోసం రూ. 11.50 కోట్ల నిధులను కేటాయించిన విషయం విధితమే. కాగా ఆసుపత్రి భవన నిర్మాణ పనులను మంగళవారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే మాణిక్‌రావు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల కాలంలో దవఖానాలకు వెళ్లాలంటే భయపడే వారని.. కానీ నేడు సర్కార్ దవాఖానాల్లో ప్రయివేటుకు ధీటుగా వైద్యం అందుతున్నదన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో, ప్రతి బస్తీలో, ఆవాస ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో ఆసుపత్రులు నిర్మిస్తున్నదని గుర్తు చేశారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో జాప్యం చేయకుండా పనులు త్వరత గతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.



ఎమ్మెల్యే వెంట ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింలు యాదవ్, ఎంపీటీసీలు సవుద్ షాహిద్, నాగన్ గారి సంపత్ కుమార్, మాజీ సర్పంచులు ఏంఏ కలీం, షేక్ జావిద్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ బలోపేతం

నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతదేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతమై అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం పట్టణంలోని వార్డు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి 28 రాష్ట్రాల నాయకులు ఆకర్షితులై కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఎందరో సిద్ధంగా ఉన్నారని అన్నారు. దేశ ప్రజల అందరికీ దళితబంధు, రైతుబంధు, రైతుబీమా, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రవేశపెట్టేందుకు బీఆర్ఎస్ ముందుకు వస్తుందని అన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల మేధావులు, ఐఏఎస్, ఐపీఎస్, సైనికుల అభిప్రాయాలు తీసుకొని దేశ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. దేశ రాజకీయాల్లో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బీఆర్ఎస్ రాబోయే రోజుల్లో కీలకంగా మారనున్నదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నుంచి 75 ఏండ్లుగా కాంగ్రెస్, బీజేపీ చేయని ఎన్నో సంక్షేమం, అభివృద్ధి పథకాలు సీఎం కేసీఆర్ తీసుకువచ్చారనిన్నారు. రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు నగేష్ ,సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



పట్టాలున్నవారికి పొజిషన్ చూపించండి



నవతెలంగాణ-అమీన్‌పూర్

మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 381లో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు ఉన్నవారికి పొజిషన్ చూపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాయిని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టాదారులు, గ్రామ ప్రజలందరితో కలిసి భూ పొజిషన్ దగ్గరికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 381 సర్వే నెంబర్లో గత ప్రభుత్వాలు దాదాపు 100 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాయన్నారు. అయితే వారికి ఇప్పటివరకుపొజిషన్ చూపెట్టకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు అసైన్మెంట్ భూములు, ప్రభుత్వ భూములను ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అమ్మకాలు చేస్తున్నదని విమర్శించారు. భూముల ధరలు పెరిగిన నేపథ్యంలో పేదలు, ఇంటి స్థలం కొనలేని పరిస్థితిలో ఉన్నారని.. ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుల్తాన్ పూర్ గ్రామంలో ఉన్న 381 సర్వే నెంబర్లో దాదాపు 25 ఎకరాల భూమి ఉన్నదని.. గ్రామంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని.. ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారులకు వెంటనే పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు. లేని యెడలప్ర జలే ఆ భూమిని ఆక్రమించుకొని ఇండ్లు నిర్మించుకుం టారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు సానుకూలంగా స్పందించి ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. లబ్ధిదారులు యాదయ్య కలమ్మ, బాలమని, శాంతమ్మ, మణెమ్మ, లక్ష్మీ, అనురాధ, సంపూర్ణ, పుష్పమ్మ, రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఆర్ట్స్ పోటీల్లో విద్యాభారతి విద్యార్థులకు పతకాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ముంబైకి చెందిన రంగోత్సవం సెలబ్రేషన్ ఆర్గనైజేషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పలు ఆర్ట్స్ పోటీలలో పటాన్‌చెరు విద్యా భారతి ఉన్నత పాఠశాల విద్యార్థులు పతకాలను సాధించారు. రంగోత్సవంలో వివిధ రంగాల్లో 171 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 24 మంది విద్యార్థులకు బహుమతులు లభించాయి. జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి, మెరిట్ ట్రోఫీ, సర్ప్రైజ్ గిఫ్ట్, ఎక్ట్రిస్ స్కిల్ అవార్డు, గోల్డెన్ ఆర్ట్ మెరిట్ అవార్డు, కన్సోలేషన్ బహుమతులు, గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంజ్ మెడలతో పాటుగా డ్రాయింగ్ టీచర్ పావనికి కళా భూషణ్ అవార్డు, ప్రధానోపాధ్యాయులు శ్రీజ నాయర్‌కి కృషిషీల్ పురస్కారం లభించింది. పాఠశాల ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఈవెంట్ డైరెక్టర్ గుండు శివ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీజ నాయర్ చేతుల మీదుగా ఈ బహుమతులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోషకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నాలుగు సబ్జెక్టులపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు ప్రోగ్రాంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట నరసింహులు గౌడ్ మాటాడుతూ.. విద్యార్థుల్లో నైపుణ్యత వెలుకితీయడం కోసం తెలుగు, ఇంగ్లీష్, గణితము, పరిసరాల విజ్ఞానం నాలుగు సబ్జెక్టులపై టీఎల్ఎం మేళా జరిగిందన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సబ్జెక్టుల్లో ఉన్నటువంటి పరికరాలను తయారు చేసి వాటి ప్రయోజనాల గూర్చి వివరించారన్నారు. అనంతరం తొలి మెట్టు ప్రోగ్రాం విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం



చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రాజారెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఎమ్మార్సీ యాదగిరి, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు

పంట యజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహనా


నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని కాసాల గ్రామ శివారులో గల రైతువేదికలో మంగళవారం రైతులకు పంట యాజమాన్య పద్ధతులపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాట్ కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ హాజరై మాట్లాడారు. మండలంలోని రైతులందరూ భూసారాల పరీక్షలు ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని కోరారు. అనంతరం డీసీసీబీ బ్యాంకు మేనేజర్ ఆసియా బేగం మాట్లాడుతూ.. తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేస్తున్నామని.. రైతులకు రెండు ఎకరాల వరకు పట్టా భూమి ఉంటే ఎనిమిది లక్ష రూపాయలు, గృహ నిర్మాణం, వ్యక్తిగత రుణాలు ఇస్తామన్నారు. అందుకు ప్రతీ రైతు డీసీసీబీ బ్యాంకులో ఖాతా తెరవాలన్నారు. కాగా ప్రభుత్వం రుణమాఫీ ప్రకటిస్తే ముందుగా.. డీసీసబీ బ్యాంకు ద్వారానే రుణమాఫీ జరుగుతుందన్నారు. రైతు



కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటివరకు రైతులకు ఒక వేదిక ఉండేది కాదని.. కాని రైతు వేదిక ద్వారా ఆ లోటు తీరిందన్నారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రేమ్‌రాజు, డీసీసీబీ అసిస్టెంట్ మేనేజర్ వినయ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ యాకూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
బుధవారం 04 జనవరి 2023



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నిజాంపేట

నవతెలంగాణ క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ గంగా ప్రసాద్ చేత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతెలంగాణలో వచ్చే వార్తలు వాస్తవాలకు దగ్గరగా ఉంటాయని, ప్రజలకు వార్తలను చేరవేయడంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్య, టీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనరసింహులు, ఎం శ్వేత, విద్యకర్ రాజు, సుమతి, సిహెచ్ శ్వేత, రోజా, చంద్రశేఖర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు ఆర్టీసీ కళాజాత



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని కర్నాల్ పల్లి గ్రామంలో మంగళవారం టీఎస్ఆర్టీసీ కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎస్ఆర్టీసీ ఏర్పడి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ స్వీయ పర్యవేక్షణలో టీఎస్ ఆర్టీసీ కల్పిస్తున్న సేవలు, పథకాలు, ప్రయాణికుల ఆదరణ మరింత పెరిగే విధంగా ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కర్నాల్ పల్లి బస్సు స్టేషన్‌లో టీఎస్ఆర్టీసీ కళాజాత టీం సంపత్, తోటి కళాకారుల బృందం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్టీసీ కల్పిస్తున్న సేవల పట్ల ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎన్. శ్రీనివాసరావు, ఎస్‌టీఐ కనకలక్ష్మి, సేఫ్టీ డ్రైవర్ కేం రెడ్డి, నర్సింలు, కార్గో మార్కెటింగ్ ఇన్‌చార్జి సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి సస్పెండ్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

అక్రమంగా గోదాం నిర్మాణానికి పర్మిషన్లు ఇవ్వడంమే కాకుండా విధులలో నిర్లక్ష్యం వహించినందుకుగాను కార్యదర్శి సామ్యూల్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామపంచాయితీలో కార్యదర్శిగా సామ్యూల్‌రెడ్డి కాళ్ళకల్‌లో విధులు నిర్వహించారు. అదే సమయంలో విధులను నిర్లక్ష్యం చేస్తూ అక్రమంగా గోదాంలను నిర్మించుకునేందుకు అనుమతిని ఇచ్చారు. దాంతో కొందరు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేయడంతో విచారణ చేపట్టిన అనంతరం మంగళవారం కార్యదర్శి సామ్యూల్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్టు మనోహరాబాద్ ఎంపీడీవో యాదగిరిరెడ్డి తెలిపారు. కాళ్ళకల్‌లో గోదాంల అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేయడంతో గత మూడు నెలల క్రితం సామ్యూల్‌రెడ్డిని బదిలీ చేయగా ప్రస్తుతం నార్సింగి మండలం సంకాపూర్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో



నవతెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీల నిదులు దారి మళ్లించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నందుకు నిరసనగా నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాతో ప్రధాన రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై గంగరాజు సంఘటన స్థలానికి చేరుకొని, నాయకులతో మాట్లాడి రాస్తారోకును విరమింపచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన, గ్రామపంచాయతీ నిధులను, రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి, సర్పంచ్‌ల అధికారాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. నిరంకుశ పాలన కొనసాగిస్తోందన్నారు. సర్పంచులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ధర్నాకు వెళుతున్న నాయకులను ప్రభుత్వం పోలీసులు చేత అక్రమంగా అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు అందుకు నిరసనగా ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , రుస్తుంపేట అశోక్, రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, నాయకులు భరత్ గౌడ్, శ్రీశైలం యాదవ్, రషీద్, నర్సింలు, ఆనంద్, శివప్రసాద్, శ్రీపతి, దశరథ్ గౌడ్, దాడిగా నరేష్ పాల్గొన్నారు.



నవతెలంగాణ- నిజాంపేట

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, టీఆర్ఎస్ డౌన్ డౌన్, కేసీఆర్ డౌన్‌డైన్ అంటూ నినాదాలు చేశారు , పోలీసులు వచ్చి కాంగ్రెస్ నాయకులకు నచ్చజెప్పి వారిని అరెస్టు చేసి స్టేషన్కు తీసుకువెళ్లి, విడుదల చేయడం జరిగింది . ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కన్నగారి లింగం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని గృహనిర్బంధం చేసినందుకు నిరసనగా మంగళవారం ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరసన తెలిపే హక్కు లేకుండా చేసిందని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, వారి బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచులు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, ఉపాధ్యక్షులు ధాత్రిక మారుతి, కల్వకుంట పీఏసీఎస్ మాజీ చైర్మన్ తమన్నాగారి మధుసూదన్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రాజయ్య, రజాక్ పల్లి మాజీ సర్పంచ్ చిన్న నారా గౌడ్, చల్మేటి నరేందర్, భూమా గౌడ్, సామల మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యువతలో ప్రతిభను వెలికి తీయాలి

యువజనోత్సవాల్లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్ టౌన్

యువజనులను ప్రోత్సహించి వారి శక్తియుక్తుల్ని దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన 2023-జిల్లా స్థాయి యువజనోత్సవాలకు జ్యోతిని వెలిగించి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ యువజనోత్సవాలలో విద్యార్థినులు ఎంతో ఎనర్జిటిక్‌గా, ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. యువతలోని ప్రతిభను వెలికి తీయడానికి యువజనోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. యువత మంచి ప్రదర్శన కనపరిచి రాష్ట్ర స్థాయిలో మెదక్ జిల్లాకు పేరు తేవాలని కోరారు. అదేవిధంగా యువత చదువుతో పాటు, సాంస్కృతిక రంగం తదితర అన్ని రంగాలలో సానుకూల దృక్పథంతో ముందుకెళ్లి రాణించాలని ఆకాంక్షించారు. జీవితంలో రిస్క్ తీసుకుంటే ఏదైనా సాధిస్తామని చెప్పిన స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. అదేవిధంగా క్రీడలలో పాల్గొనాలని, యోగాసనాల వేయాలని తద్వారా మానసిక ప్రశాంతతతో చలాకీగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో బాలికలు మాత్రమే ముందుకు వస్తున్నారని, విద్యార్థులను కూడా ప్రోత్సహించి వారు స్టేజిపై నృత్యాలు చేసేలా చూడాలని నిర్వహకులు సూచించారు. జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజ్ మాట్లాడుతూ 15 నుంచి 29 సంవత్సరాల లోపు వయస్సు గల జిల్లాకు చెందిన స్త్రీ, పురుషులకు 20 మంది బృందం చొప్పున జానపద నృత్యం, జానపద గీతంలలో పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలలో 14 బృందాలు నృత్యం, 9 బృందాలు జానపద గీతం పోటీలలో పాల్గొని అసమాన ప్రతిభ కనబరిచారన్నారు. కాగా న్యాయ నిర్ణేతలు ఒక్కో అంశంలో ఒక్కో బృందాన్ని విజేతగా ఎంపిక చేశారన్నారు. వారు ఈ నెల 9,10 తేదీలలో మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన బృందాలు తిరిగి కర్ణాటకలో ఈ నెల 12 నుంచి 16 వరకు నిర్వహించే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారని అన్నారు. అనంతరం విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థినుల నృత్యాలు ఆట, పాటలు ఆహుతులను మంత్రముగ్ధులను చేసాయి. జాతీయ నేతల వేషధారణతో వారిని అభినయిస్తూ సాగిన రూపకాలు, బృంద గానాలు, డ్యాన్స్‌లతో ప్రాంగణం కరతాళధ్వనులతో, ఈలలతో మార్మోగింది. ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సైతం విద్యార్థినులతో కలిసి నృత్యం చేసి జోష్ నింపారు. మునిసిపల్ చైర్మన్ చంద్ర పాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధ్యక్షులు మహమ్మద్ జుబేర్ అహ్మద్, కో -ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

- మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి
- సావిత్రి బాయిపూలే గొప్ప సంఘసంస్కర్త
- పూలే జయంతి సభలో ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-హవెలిఘనపూర్

మహిళలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ముందుండాలని, విద్యతోనే సమాజ అభివృద్ధి చెందుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీసీ మహిళా సంఘం ఏర్పాటు చేసిన సావిత్రి బాపులే 192వ జయంతి సభకు స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆనాటి సమాజంలోని ఆమె భర్త జ్యోతిబాపూలే సహకారంతో స్కూళ్లు స్థాపించకపోతే మహిళలు విద్యలో వెనుకబడి ఉండేవారన్నారు. సమాజంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాలంటే విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. సమాన హక్కులు కల్పించే విధంగా చట్టాలు తయారు చేశారని, స్త్రీ శక్తి సమాజంలో గొప్పదని కొనియాడారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను అంగన్వాడి టీచర్లను మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, ఎంపీడీవో శ్రీరామ్, సర్పంచ్‌లు సవిత శ్రీకాంత్, భాగ్యలక్ష్మి శ్రీనివాస్, సంధ్యారాణి సాయిలు, మంద శ్రీహరి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారాం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుండు మల్లేశం, నోముల శ్రీకాంత్, చంద్రకళ మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మేకల సాయిలు, బోయిని రాజు, రాజిరెడ్డి, సాయిలు, శ్రీనివాస్, కాలేద్, మహిళా సర్పంచులు, మహిళా ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండల కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బహుజన్ సమాజ్ పార్టీ చేగుంట మండల అధ్యక్షులు టప్ప భానుచందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం భానుచందర్ మాట్లాడుతూ దేశంలో మహిళలకు చదువు చెప్పిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. మహిళలు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని, మనువాద కుట్రలను తెంచి బహుజనులకు విద్యను అందించిన మహనీయురాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భానుచందర్, నాయకులు తాలుక సాయిబాబా, పోచయ్య, సూదుల రమేష్, అంజయ్య, పులిమామిడి వెంకటేశం, శేఖర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





యూపీఎస్ పాఠశాలలో..

మనదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళలకు మొదటిపాఠశాల స్థాపించిన, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ అన్నారు. చేగుంట మండలం చిన్న శివనూర్ యుపిఎస్ పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆ నాటి సమాజపు కట్టుబాట్లను, మనువాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి, 12 మే 1848న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించిన భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే అన్నారు. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్ లాల్, శశిధర్ రెడ్డి, రవీందర్, అనంత పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద సావిత్రిబాయి పూలే 192వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బాబు మాట్లాడుతూ సావిత్రిబాయి సామాజిక సంస్కర్త, భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సమాజంలోని మహిళలందరూ విద్యను అభ్యసించాలని అందరినీ చైతన్య పరిచిన మహిళా మూర్తి అన్నారు నిమ్న జాతుల వారి కోసం పోరాటాలు చేసిన వ్యక్తి అన్నారు, సావిత్రిబాయి పూలే మార్గదర్శకాలను నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు నంద్యాల బాలరెడ్డి , మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సంపత్, వార్డు మెంబర్లు ఆముదా రాజు , మావురం రాజు , రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి శెట్టి రవీందర్ , గరుగుల సుధాకర్, గరుగుల శ్రీనివాస్, మ్యాకల రమేష్ , సంజీవ్, గరుగుల బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ-టేక్మాల్ : నేటి సమాజానికి సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శంగా నిలుస్తుందని, ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందుకు సాగాలని సర్పంచ్ సుప్రజా భాస్కర్ అన్నారు. ఫేక్ మాల్ కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సావిత్రిబాయి జనవరి 3, 1831లో మహారాష్ట్రలోని సతారా గ్రామంలో జన్మించారు. స్త్రీ విద్య వ్యాప్తికి కృషి చేశారన్నారు. 1852లో అంటరాని స్త్రీల విద్య వ్యాప్తి కోసం మొట్టమొదటి పాఠశాలను స్థాపించారు. విద్యా బోధన సమయంలో అనేక వ్యతిరేకతలు ఎదురైనప్పటికినీ, వాటన్నింటిని ఎదిరించి నిలబడి ధైర్యంగా విద్యావ్యాప్తికి కృషి చేశాంన్నారు. భర్త స్థాపించిన సత్యశోధ సమాజం వ్యాప్తికి జీవితాంతం కృషి చేశారు ఆమె జీవితం నేటి మహిళలకు ఎంతో ఆదర్శమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప నాయకులు భాస్కర్, మహేందర్, ఉపాధ్యాయులు లలిత, సుకన్య , రాజ్యలక్ష్మి, లు ఉన్నారు

నవతెలంగాణ-మెదక్ టౌన్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి ప్రిన్సిపల్ గణపతి ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా 18వ శతాబ్దపు నాటి సామాజిక పరిస్థితులు తెలుపుతూ విద్యార్థులు కాజల్, వర్ష చేసిన స్కిట్ అలరించింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత యూనిట్ కన్వీనర్ సమీరా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అన్నపూర్ణ, రాజా గౌడ్ అధ్యాపకులు నారాయణ, వెంకటేశ్వర్లు, సుధాకర్, రమేష్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం



నవతెలంగాణ-మెదక్ టౌన్

నేటి ఆధునిక సమాజంలో మహిళలపై వివక్ష కొనసాగుతుందని, మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని కేవల్ కిషన్ భవనంలో పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి కాలంలో భూస్వామ్యదారులు దొరలు మహిళలను చాకిరి పని చేయించుకుంటున్న దృశ్యాలు చూసి సావిత్రిబాయి చలించి పోయారన్నారు. ఆనాటి కాలంలోనే సావిత్రిబాయి పూలే మహిళలకు ధైర్యాన్ని ఇస్తూ ముందుకు కదిలించారన్నారు. ఆమె స్ఫూర్తితో ఈనాటి మహిళలు కూడా పోరాటాలకు ముందుకు రావాలని కోరారు. నేటి సమాజంలో మహిళలపై దాడులు హత్యలు పెరిగిపోతున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, సావిత్రిబాయి పూలే క్రాంతి జ్యోతిగా బిరుదు పొందారన్నారు. బడుగు బలహీన వర్గాల వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేశారని, పేద ప్రజలకు నిత్యం సహాయం చేస్తూ తమ వంతు కృషి చేశారన్నారు. ఈ దేశంలోనే మొట్టమొదటిగా భర్త చితికి నిప్పు పెట్టిన మహిళ అని కొనియాడారు. అప్పుడు అంతటి పోరాటం చేశారు కాబట్టే ఈ రోజు మహిళలు అనేక రంగాలలో పనిచేస్తున్నారని, సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బసవరాజ్, నరసమ్మ, మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో....

సావిత్రిబాయి పూలే మొట్టమొదటి భారత దేశపు ఉపాధ్యాయురాలని, మహిళలకు స్వేచ్ఛ వారి హక్కుల సాధనకు పోరాటం చేశారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ అన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న గర్ల్స్ కాలేజీలో సావిత్రిబాయి పూలే జయంతి కాలేజ్ కమిటీ అధ్యక్షురాలు రేణుక ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగన్ ఆనాటి కాలంలో దొరలు మహిళలతో చాకిరి పనులు చేయించుకుంటున్న దృశ్యాలు చూసి సావిత్రిబాయి పూలే చలించిపోయారన్నారు. భర్త జ్యోతిరావు పూలే అండదండలతో చదువు నేర్చుకుని మహిళలకు చదువు నేర్పిన మహోన్నత వ్యక్తిగా నిలిచారన్నారు. సావిత్రిబాయి పూలే క్రాంతి జ్యోతిగా బిరుదు పొందారని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేశారని, పేద ప్రజలకు నిత్యం సహాయం చేస్తూ తమ వంతు కృషి చేశారని ఆయన అన్నారు. అప్పుడు అంతటి పోరాటం చేశారు కాబట్టే ఈ రోజు మహిళలు అనేక రంగాలలో పనిచేస్తున్నారని సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కానీ మారుతున్న కాలంలో మహిళల పట్ల వివక్ష పోవడం లేదని స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర ఎస్సే రైటింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో సునీత మొదటి ప్రైజ్ సాధించగా, సరిత రెండవ బహుమతిని పొందారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, నాయకులు నరేష్, ఉపేందర్, కళ్యాణ్, గర్ల్స్ కమిటీ సభ్యులు, సరిత, సోని, దివ్య విద్యార్థులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...





నవతెలంగాణ-పెద్దశంకరంపేట : సావిత్రి బాయి పూలె స్ఫూర్తితో విద్య సామజిక హక్కుల కోసం పోరాడుతామని కుల వివక్ష వ్యతిరేక సంఘం జిల్లా కార్యదర్శి సంగమేశ్వర్ అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట తెలంగాణ చౌక్ వద్ద సావిత్రి బాయి పూలె చిత్ర పటానికి పూలదండ వేసి, 192 జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడారు పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని కొనియాడారు. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని అన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి బాలికలకు విద్య నేర్పిన మొదటి మహిళా గురువు అని కొనియాడారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని తెలిపారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని అన్నారు నేటికీ దేశంలో మహిళ లు విద్యకు సామాజిక గౌరవాలకు దూరంగా ఉన్నారని అన్నారు సంప్రదాయాల పేరుతోని కట్టుబాట్లతోని మహిళలని సమాజానికి దూరంగా ఉంచుతున్నారని అన్నారు సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తితో విద్యా సామాజిక హక్కుల పోరాటం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు ఏ. తుకారం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు నవంబర్ లక్ష్మణ్, నీరుడు విజయకుమార్, నాందేడ్ దుర్గయ్య, అరుణ్ కుమార్, పవన్, ఎం సంగమేశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పత్రికలు ముందుండాలి

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-హవెలిఘనపూర్

ప్రజల సమస్యల కోసం పత్రికలు ముందు వరుసలో ఉండాలని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హవేలీ ఘనపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నవ తెలంగాణ 2023 క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో పత్రికలు ప్రజల గొంతుక పనిచేస్తుందన్నారు. ప్రజలను నిరంతరం వార్తల ద్వారా నిజాన్ని నిర్భయంగా ప్రజల సమస్యలపై రాసే పత్రిక నవతెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, తహసీల్దార్ నవీన్ కుమార్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, ఆర్ఐ మహేష్ సర్పంచులు సవిత శ్రీకాంత్, మంద శ్రీహరి, మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మేకల సాయిలు, బోయిని రాజు, రామచంద్ర రెడ్డి, సాప శ్రీనివాస్, సాయిలు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఖాలేద్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఓబీసీ మోర్చా ప్రశిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

- ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-నర్సాపూర్

పట్టణంలోని ద్వారక ఫంక్షన్ హాల్‌లో బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదిన కార్యకర్తలకు నిర్వహిస్తున్న ప్రశిక్షణ తరగతులను విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ కోరారు. మంగళవారం నర్సాపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తు బీసీలను అణగదొక్కుతున్నాడని తెలంగాణ ఉద్యమంలో బీసీలు సైతం ప్రాణాలు లెక్క చేయకుండా పాల్గొనగా ఎటువంటి ఆదరణ లేదన్నారు. బీసీలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారన్నారన్నారు. కులవృత్తులకు అన్యాయం చేస్తూ వారికి పనిముట్లు కూడా పంపిణీ చేయలేదన్నారు బీసీలకు జరుగుతున్న అన్యాయాలను, వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తలకు ఈ ప్రశిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు పాపగారి చిన్న రమేష్ గౌడ్, బీజేపీ అధ్యక్షుడు నర్సింగరావు నాయక్, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, ఓబీసీ మోర్చా నాయకులు ప్రవీణ్, వెంకట్, విజయ్ , శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





ప్రజా సమస్యలపై నవతెలంగాణ నిరంతర పోరాటం



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది నవతెలంగాణ దినపత్రిక అంటూ అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నరసింహా గౌడ్ కొనియాడారు. మంగళవారం అమీన్‌పూర్‌లోని ఆయన నివాసంలో నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలకు, అధికారులకు వారధిగా నిలుస్తూ ఎన్నో సమస్యలను పరిష్కరించడంలో నవతెలంగాణ ముందుందన్నారు. భవిష్యత్తులోనూ ఇదే పంథాలో కొనసాగుతూ ఎన్నో సమస్యల్ని వెలికి తీయాలన్నారు. సమాజంలో దిన పత్రికలది కీలకపాత్రని, దాన్ని నవతెలంగాణ సమర్థవంతంగా పోషించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగం గౌడ్, స్థానిక రిపోర్టర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్



నవతెలంగాణ-అమీన్‌పూర్

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి అమీన్‌పూర్ మున్సిపాల్టీ 13వ వార్డు కౌన్సిలర్ జి.లావణ్య శశిధర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వందనపురి కాలనీ నుంచి ఈశ్వర్ రెడ్డి, అప్పారావు, శ్రీకాంత్ రెడ్డి, మల్లారెడ్డి నగర్ నుంచి లక్ష్మీ కాంత రావు, చుక్కా రెడ్డి, బుజ్జి,తదితరులు పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తొలిమెట్టి కార్యక్రమం ఎంతో ఉపయోగకరం



నవతెలంగాణ-జహీరాబాద్

తొలిమెట్టు కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాలలో మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు ప్రదర్శనను మంగళవారం నిర్వహించారు.రెండు మండలాల చెందిన ఉపాధ్యాయులు రకరకాల పరికరాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్ బస్వరాజ్, నోడల్ అధికారులు ఏ బసవరాజ్, మురళి పాల్గొన్నారు

బీసీ సంఘం ఖేడ్ తాలుకా అధ్యక్షులుగా శంకర్



నవతెలంగాణ-కంగ్టి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు చందర్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో జరిగిన బీసీ సంఘం సమావేశంలో నారాయణఖేడ్ తాలుకా అధ్యక్షులుగా జి.శంకర్, వీ.కాశీనాథ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని మంగళవారం జి.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా అదేరోజు మండల కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేశారన్నారు. ఆ సంఘం కంగ్టి మండలాధ్యక్షులుగా కృష్ణముదిరాజ్, ఉపాధ్యక్షులుగా గణపతిలను ఎన్నియ్యారన్నారు. మారుమూల ప్రాంతంలోని వ్యక్తులను గుర్తించి పదవులిచ్చిన నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని జంగి గ్రామంలో వచ్చే శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఆర్డిడిమల్టిజోన్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు డా.నారాయణరావు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు.

కొండాపూర్‌లో టీఎల్ఎం ఎగ్జిబిషన్



నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలో మంగళవారం మండల స్థాయి టీఎల్ఎం ఎగ్జిబిషన్‌ను జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం నాలుగు సబ్జెక్టుల ఉపాధ్యాయులు వినూత్నంగా విద్యార్థులను ఆకర్షించే సులభ పద్ధతులలో విద్యబోధనకు ప్రదర్శనలు చేశారు. ఈ మేళాలో జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్, ఎంపీపీ మనోజ్ రెడ్డి, ఫోరం అధ్యక్షుడు రుక్మద్దీన్, ఎంపీటీసీ నరసింహారెడ్డి, మండల విద్యాధికారి బీమ్‌సింగ్, కాంప్లెక్స్ హెచ్ఎంలు పండరి నాయక్, విజయ్ కుమార్, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్ జయ లక్ష్మి, నర్సింలు,భీమయ్య, సాయితేజ, వెంకయ్య వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తడ్కల్ పెద్దచెరువు నీటి విడుదల



నవతెలంగాణ-కంగ్టి

రబీ పంటకోసం మండలలోని తడ్కల్ పెద్దచెరువు నీటిని స్థానిక సర్పంచ్ గడ్డపు మనోహర్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల శ్రేయోభిలాసి అన్నారు. రైతులకు నీటి ఎద్దడితో బాధపడొద్దని సాగుకు నీటిని విడుదల చేసినట్టు తెలిపారు. రైతు సమన్వయ సమితి అధ్య క్షులు కోట అంజనేయులు, ఎంపీటీసీ శ్రీకాంత్, పంచయతీ కార్యదర్శి జ్ఞానదేవ్, వీఆర్ఏ పండరి తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల పక్షాన నవ తెలంగాణ



నవతెలంగాణ-రాయపోల్

నిజాలను నిర్భయంగా వాస్తవాలను వార్తలుగా అందించడంలో నవ తెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని, అనుదినం ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ న్యాయం వైపు పోరాటం చేస్తుందని రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, ఏఎంసీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి, రైతుబంధు మండలాధ్యక్షులు మున్న, రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ తిరుమలాపూర్ ఎంపీటీసీ బండారు దేవేందర్, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పాల రామ గౌడ్, పల్లెపహాడ్ బాబు, కనకయ్య, రాజు, ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలీఫ్, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, టిలు, నాగార్జునలు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో నవ తెలంగాణ దినపత్రిక జర్నలిస్టు పుట్ట రాజు ఏర్పాటు చేసిన 2023 క్యాలెండర్ ఆవిష్కరణలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిన పత్రికలు మీడియా సంస్థలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటాయని, వాస్తవాలను ప్రజలకు అందించడంలో కృషి చేస్తాయన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంలో నవ తెలంగాణ దినపత్రిక ఎల్లవేళల కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ఇలాంటి దినపత్రికలు ముందుకు రావాలన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను వెలికి తీయడమే కాకుండా ప్రజల పక్షాన నిలబడి, ఆ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నవ తెలంగాణ కృషి చేస్తుందన్నారు. పేదోడికి అండగా ప్రశ్నించే గొంతుకగ నవ తెలంగాణ సామాన్యుడి పక్షాన సామాజిక హక్కుల కోసం పని చేస్తుందన్నారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న బయ్యారం







- సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం బయ్యారం గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి గ్రామంలో అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. గ్రామానికి కావాల్సిన నిధుల కోసం ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. రూ.కోటితో ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తి చేశారు. అన్ని సౌకర్యాలతో ప్రారంభానికి సిద్ధమైంది. యాదవుల భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేశారు. ఒక్కో భవనానికి రూ.25 లక్షలు చొప్పున మంజూరు చేశారు. వృద్ధుల కోసం కేంద్రం నిధులతో భవనం నిర్మించారు. రూ.8 లక్షలతో పాఠశాల కంప్యూటర్ గది నిర్మించారు. మహిళా భవనాన్ని రూ.8 లక్షలతో నిర్మాణం పూర్తి చేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ భవనం నిర్మాణ దశలో ఉంది. పంచాయతీ కార్యాలయం మోడల్ భవనంగా తీర్చిదిద్దుకుంటోంది. తొలి దశలో రూ.25 లక్షలు మంజూరు చేశారు. రెండు నెలల్లో భవనం పూర్తి అయ్యే అవకాశం ఉంది. సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని రకాల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారు. రూ.15 లక్షలతో లైబ్రరీ నిర్మాణం కొనసాగుతోంది. పల్లె ప్రకృతి వనం అందరినీ ఆకర్షిస్తోంది. గ్రామంలో సీసీరోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రతిపాదన చేశారు.

మూడు నెలల్లో పనులు పూర్తి



బయ్యారం గ్రామంలో మూడు నెలల్లో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేస్తున్నాం. ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి పనులను పర్యవేక్షిస్తున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్ రెడ్డి అభివృద్ధికి సహకారం అందిస్తున్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండడం గ్రామాభివృద్ధికి కలిసి వచ్చింది. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది. హరితహారం, సామాజిక భవనాలు, సీసీరోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. గ్రామస్తుల సహకారంతో ముందుకు సాగుతున్నాం.

– మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్

పూలే దంపతుల స్ఫూర్తితో మతోన్మాదాన్ని ఎదుర్కోవాలి





- అరుణోదయ సాంస్కృతిక కళాకారిణి విమలక్క

నవతెలంగాణ-బెజ్జంకి

భిన్న సంస్కృతులు, లౌకిక వాదమున్న భారత దేశంలో ప్రజల మధ్య అసమానతలు సృష్టిస్తూ... మతాల మధ్య చిచ్చు పేడుతూ... విద్వేషాలు రెచ్చగొడుతూ పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వాలు బొందల గడ్డను ఏలుకోవడానికి సిద్ధమవుతున్నాయని, పూలే దంపతుల స్ఫూర్తితో దేశంలో మతోన్మాదాన్ని ఎదుర్కోవాలని అరుణోదయ సాంస్కృతిక కళాకారిణి విమలక్క తెలిపారు. పెద్దోల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. అరుణోదయ సాంస్కృతిక కళాకారిణి విమలక్క, రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. పూలే దంపతులు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ పూలే దంపతులు సామాజిక విప్లవకారులన్నారు. వారి ఆశయాలను యువత కొనసాగించాలన్నారు. ప్రభుత్వాలు ప్రకృతి అందించిన వనరులను కొల్లగొడుతున్నాయని తెలిపారు. పర్యావరణాన్ని విధ్వంసం చేయడం వల్ల బడుగు బలహీన వర్గాల ప్రజల బతుకులు అసమానలతో చిన్నాభిన్నమవుతున్నాయని అన్నారు. ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ మాట్లాడారు. వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపీపీ నిర్మల, ఏఎంసీ రాజయ్య, ఎంపీడీఓ రాము పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా విమలక్క పాట

సమావేశంలో విమలక్క ఆలపించిన పాడారా.. పాడారా.. మన పాట.. నవతెలంగాణమని ప్రతినోట.. అనే పాట ప్రత్యేక ఆకర్షణగా నిలించింది. ప్రజలను చైతన్యపరచడంలో పాటలకు ప్రత్యేక స్థానముందని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించామన్నారు. కొందరు కళాకారులు తమకుతామే గొప్పవారమని భ్రమల్లో ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో స్వచ్ఛందగా విమలక్క తనపాత్ర పోషించారని ఓరుగంటి ఆనంద్ కొనియాడారు. విమలక్కను ఆనంద్, ప్రజాప్రతినిధులు శాలువా కప్పి, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

స్వేరోస్ జిల్లా కమిటీ సభ్యులు చిలుముల మోహన్ ఆధ్వర్యంలో పెరకబండ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, షూ పంపిణీ చేశారు. స్వేరోస్ జిల్లాధ్యక్షుడు బొర్ర సురేశ్ కుమార్, జిల్లా కో ఆర్డీనేటర్ ఉప్పులేటి బాబు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేస్తాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పటాన్‌చెరు నియోజకవర్గంలో విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పటాన్‌చెరు తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటి వెలుగు-2 కార్యక్రమం ద్వారా చేపట్టబోతున్న వివరాలను మంత్రి హరీశ్‌రావు వివరించారు. తొలి విడత కంటి వెలుగు కార్యక్రమం పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించామని ఎమ్మెల్యే తెలిపారు. రెండో విడత కార్యక్రమం విజయవంతం చేసేందుకు అన్ని స్థాయిల అధికారులు, ప్రజాప్రతినిదులతో కలిసి సమన్వయం చేస్తామన్నారు. పటాన్‌చెరు తహసిల్దార్ పరమేశం పాల్గొన్నారు.

హాస్టల్ మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ మెస్ మరియు కాస్మెటిక్ చార్జీలు పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. స్కాలర్షిప్ రాకపోవడంతో పై చదువులకు వెళ్లడానికి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని.. దీంతో పేద విద్యార్థులకు విద్య దూరమవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టల్‌లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్యూరిఫై వాటర్ మిషన్లను నిరుపయోగంగా ఉన్నాయని.. దీంతో తాగునీటికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు కేటాయించి వాటిని బాగు చేయించాలని కోరారు. విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి విద్యార్థులందరూ ఐక్యమై ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, భాను, అఖిల్, రాజేష్, రవి ఉన్నారు.

న్యాల్కల్‌లో టీఎల్ఎం మేళా..



నవతెలంగాణ-న్యాల్కల్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టులో భాగంగా మండల స్థాయి టీఎల్ఎం (టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్) మేళాను న్యాల్కల్ జెడ్పీటీసీ స్వప్నభాస్కర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. బోధనా, అభ్యసన సామగ్రి విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనలకు ఎంతో దోహదం చేస్తా యనాన్నరు. విద్యార్థులు పాఠ్యంశాన్ని అర్థవంతగా, వేగవంతగా ఎక్కువ రోజులు గుర్తు ఉంచుకునేలా టీఎల్ఎం ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మారుతీ రాథోడ్, నోడల్ ఆఫీసర్ కందర్ప ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, మీనా కుమారి, సచ్చిదానందరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శివస్వామి, ప్రవీణ్, నిపుణులు మరియు ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, నిర్మల, విజయ్ కుమారి , శాంతయ్య బ్రహ్మయ్య, సిఆర్పీలు రాజు, రవి, విశ్వనాథ్, గోపాల్, మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

రేజింతల్ పాఠశాలకు బహుమతులు..

ఈ టీఎల్ఎమ్ మేళాలో భాగంగా రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానంలో మూడు బహుమతులు లభించాయి. అంతేకాకుండా మూడు సబ్జెక్టుల్లో జిల్లా స్థాయికి ఎంపికయ్యింది. ఈ మేరకు ప్రశంసా పత్రంతో పాటు బహుమతులనుమండల విద్యాధికారి మారుతి రాథోడ్ చేతుల మీదుగా అందుకున్నారు.

ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలకు మోక్షమెన్నడు?



- శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడిచినా.. మొదలుకు నోచుకోని పనులు
- తెలుగు యువత మండలాధ్యక్షుడు పోచుగారి శ్రవణ్ రెడ్డి

నవతెలంగాణ-గుమ్మడిదల

నూతన మండల కేంద్రంలో ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల నిర్మాణాలకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆరు నెలల క్రితం శంకుస్థాపన చేసినా.. నేటికి పనులు చేపట్టకపోవడం శోచనీయమని తెలుగు యువత మండలాధ్యక్షుడు పోచుగారి శ్రవణ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నూతన మండలాన్ని ఏర్పాటు చేసినప్పటికీ.. ఎంపీడీవో, తహసీల్దార్ భవన నిర్మాణాలు చేపట్టాలని బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు అప్పజెప్పారన్నారు. కాగా వారు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో మండలంలోని వివిధ పార్టీల నాయకులతో పాటు రైతులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించినప్పటికీ.. స్థానిక నాయకులు బేకాతరు చేయడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని వెంటనే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో నవతెలంగాణ ముందంజ



నవతెలంగాణ-ఝరాసంగం

ప్రజాసమస్యలను వెలికితీసి ప్రభుత్వం దృష్టికి తీసుక ఎవెళ్లడంలో నవతెలంగాణ దినపత్రిక ముందుందని ఎస్ఐ రాజేంద్రరెడ్డి అన్నారు. మీడియా అనేది నిరుపేదల సమస్యలను వెలికి తీసి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయా లని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నవతెలంగాణ 2023 నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాటి ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాశక్తి నుంచి నేటి ప్రత్యేక రాష్ట్రంలో నవతెలంగాణ దినప త్రిక సామాజిక స్పృహతో పనిచేయడం అభినందనీ యమ న్నారు. ఏఎస్ఐ మల్లేశ్వర్, పోలీస్ సిబ్బంది రాజు నాయక్, చంద్రప్ప, సతీష్ కుమార్, మదల రిపోర్టర్ చిరంజీవి, బీఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్య కోసం పోరాడిన సావిత్రీబాయి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

వంటింటికి పరితమైన మహిళలకు విద్యనందించి.. వారి కంటూ ఓ పరిష్కార మార్గం చూపిన మహనీయురాలు సావిత్రీ బాయి పూలే అని బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ యువత నాయకులు వి.ప్రవీణ్‌రెడ్డి కొనియాడారు. మంగళ వారం బొల్లారం మున్సిపాల్టీలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా స్థానిక యువకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వి.ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల రద్దు కోసం పోరాడిన గొప్ప వీరనారి అన్నారు. కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ యువత నాయకులు రవితేజ , ఆరిఫ్, నిజముదిన్, నారాయణ్, సాయి, ప్రవీణ్, కిరణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ కళాశాల అధ్యాపకురాలికి జేఎన్టీయూ డాక్టరేట్



నవతెలంగాణ-ములుగు

ములుగు మండల కేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్‌సీఆర్ఐ) ఫారెస్ట్ ఎకాలజీ అండ్ క్లైమేట్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఎన్ఎస్‌శ్రీనిధికి హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పీహెచ్డీ పట్టా అందజేసింది. జేఎన్టీయూలోని ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో జేఎన్టీయూ ప్రొఫెసర్ ఎం.అంజిరెడ్డి మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. మధుసూధన్ రెడ్డిల పర్యవేక్షణలో "ఎవాల్యుయేషన్ ఆఫ్ డెకేడల్ చేంజెస్ ఆఫ్ అమీన్‌పూర్ లేక్ - యూసింగ్ జియోస్పేసియల్ టెక్నాలజీస్" అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనను పరిశీలించిన జేఎన్టీయూ పరీక్షల విభాగం అధికారులు ఆమెకు డాక్టరేట్ ప్రకటించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతో ఒక వైపు అధ్యాపక వత్తిని కొనసాగిస్తూనే హైదరాబాద్ నగరంలో జీవవైవిధ్య వారసత్వ ప్రదేశంగా గుర్తించబడ్డ అమీన్‌పూర్ సరస్సు నీటి కాలుష్య కారకాలపైన ఆమె పరిశోధన కొనసాగించింది. రిమోట్ సెన్సింగ్, జిఐఎస్ (%+క్యూ%) అనే సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించి గత ముప్పై ఏళ్ళుగా అమీన్‌పూర్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న నగరీకరణ, పారిశ్రామీకరణలు సరస్సు నీటి నాణ్యతను ఎలా ప్రభావితం చేస్తున్నాయని ఆమె చేసిన పరిశోధనలు వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్లలో ప్రచురితం అయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జేఎన్టీయూ లాంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. డాక్టరేట్‌ను నా తల్లిదండ్రులకు అంకితమిస్తున్నానని తెలిపారు. పరిశోధనలకు సహకరించిన ఎఫ్‌సీఆర్ఐ డీన్ ప్రియాంక వర్గీస్‌కు, పీహెచ్డీ పర్యవేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనిధి డాక్టరేట్ సాధించడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి అధ్యాపకులు అభినందించారు.

ఎన్సీడీ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-తొగుట

ప్రతి ఒక్కరూ బీపీ, షుగర్ టెస్టులు చేయించుకోవాలని సర్పంచ్ పాత్కుల లీలదేవి వెంకటేశం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలు అన్నారు. మంగళవారం మండలంలోని వెంక ట్రావు పేట గ్రామంలో (ఎన్సీడీ) అసంక్రమిత, అంటు వ్యాధులు కానీ వాటి నివారణ కోసం బిపి, షుగర్ కిట్లు వైద్య సిబ్బంది తో కలిసి పంపిణీ చేశారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం బిపి,షుగర్ వ్యాధులను అరికట్టేందుకు కిట్లను పంపిణీ చేస్తుందని తెలి పారు.30 సంవత్సరాలు పైబడి ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వేజర్ జె.శ్యామల, హెల్త్ అసిస్టెంట్ రాము లు,ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, వినోద, యాదమ్మ పాల్గొన్నారు.

చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు



నవ తెలంగాణ-రాయపోల్

చదువుకుంటేనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని వడ్డిపల్లి సర్పంచ్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పరీక్ష ప్రశ్నాపత్రం విడుదల చేశారు. పాఠశాలలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.10 వేల నగదు ప్రోత్సాహకం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, వరప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం



నవ తెలంగాణ-మద్దూరు

విద్యుత్ ఘాతకంతో ఓ ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని వల్లంపట్ల గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... వల్లంపట్ల గ్రామానికి చెందిన బొడ్డు యాదగిరి తన కుటుంబ సభ్యులతో హైదరాబాద్ కూలీ పని చేసుకునేందుకు వెళ్లారు. సోమవారం రాత్రి ఇంట్లో విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. ఇంటిలోని దుస్తులు, విలువైన సామగ్రి, ఇంటి పైకప్పు పూర్తిగా కాలిపోయింది. రూ.5 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు బొడ్డు యాదగిరి బోరున విలపించాడు. సంఘటనా స్థలాన్ని గొర్రెల మేకల పెంపకదారుల సొసైటీ డైరెక్టర్ ఆలేటి యాదగిరి పరిశీలించారు. మాట్లాడుతూ ఉన్నతాధికారులు స్పందించి ఆ కుటుంబానికి నష్టపరిహారం అందించాలని కోరారు. ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, వీఆర్ఏ సురేష్, కరోబార్ వేణు, గ్రామస్తులు ఇప్పల మల్లేశం, ముత్తి గారి అనొక్, తుమ్మలపల్లి శ్రీనాథ్, బొడ్డు భరత్ పాల్గొన్నారు

క్రీడలతో మానసికోల్లాసం



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ఐఓసీ వెనకాల గ్రౌండ్‌లో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను మంగళవారం ప్రారంభించారు. ప్రధాన మంత్రి కప్ టౌర్నమెంట్‌లో పోలీస్ టీంతో కనకస్వామి మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు. పోలీస్ టీం తరపున గజ్వేల్ సీఐ వీరప్రసాద్, తొగుట సీఐ కమలాకర్ పాల్గొన్నారు. గజ్వేల్ అసోసియేషన్ అధ్యక్షులు హరిచంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 12 వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ నియోజకవరం అధ్యక్షులు రాజు యాదవ్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు అశోక్, రవీందర్ చౌహన్, శ్రీకాంత్ ,కాజా పాషా, యాదవ్, రవీందరెడ్డి, నీరుడి రమేష్, గుమ్మడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ అండ



నవ తెలంగాణ-రాయపోల్

కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం రాంసాగర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాగి చంద్రం కుమారుడు రాగి రాజు మరణించిన విషయం తెలుసుకుని ఆ కుటుంబాన్ని జెడ్పీటీసీ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. రాయపోల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త,ఆత్మకమిటి డైరెక్టర్ మురళి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గణేష్,నర్సింలు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-జోగిపేట

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి.. ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలని గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ అందోల్ మండల కార్యదర్శి డి. విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా జనవరి 6న స్కీం వర్కర్‌ల సమ్మె లో పాల్గొంటామని జోగిపేట ప్రాజెక్ట్ ఐసిడిఎస్ ఆఫీసులో సుందర్ సింగ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్తుతూ కాలయ ాపన చేస్తున్నాయి తప్పా.. సమస్య పరిష్కరించడం లేదన్నా రు. ఇది చాలా దుర్మార్గమని.. గ్రామాలకు ప్రభుత్వ పథకాలు చేరడంలో, గర్భిణీ బాలింతలకు సేవలు చేయడంలో, గ్రామాల్లో వైద్యం అందించడంలో స్కీం వర్కర్లది ప్రముఖ పాత్ర అన్నారు. స్కీమ్ వర్కర్లను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని.. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. దేశవ్యాప్త సమ్మెలో స్కీమ్ వర్కర్లందరూ పాల్గొంటారన్నారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి మంగమ్మ, ప్రాజెక్టు నాయకులు శేకమ్మ, అమల, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ-రామచంద్రాపురం

కారు అదుపుతప్పి డివైడర్‌ను, ఆగి ఉన్న బస్సును ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ అంబర్పేట్‌కు చెందిన డ్రైవర్ ఎం.డి సాజిద్(28) లింగంపల్లి వైపు నుంచి ఇస్నాపూ ర్‌కు తినడం కోసం ఎండి.సుల్తాన్, ఇంతియాజ్‌లతో కలిసి టీఎస్11ఈడబ్ల్యూ3759 అనే నెంబర్ గల కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో అశోక్‌నగర్ శివాలయం సమీపంలో గల ఎన్‌హెచ్-65కి చేరుకున్న సమయంలో కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి.. ఎడమ వైపు ఆగి ఉన్న ఎంఎస్ఎన్ కంపెనీకి చెందిన బస్సును ఢీకొట్టింది. దీంతో ముగ్గురికి గాయాలు కాగా.. స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే సాజిద్ మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

భార్యను చంపి జైలుకు వెళ్లివచ్చి మళ్లీ జైలుకు వెళ్లాల్సి వస్తుందేమోనని తీవ్ర మనస్థాపానికి గురైన వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన చెట్టే సత్తయ్య(30) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. గత సంవత్సరం జూలై నెలలో తన భార్య అయిన చెట్టే లక్ష్మితో కాపురం విషయంలో గొడవపడి ఆమెను గుడ్డలతో నరికి చంపాడు. ఈ కేసులో మూడు నెలలు జైలుకు వెళ్లి బెయిల్ మీద తిరిగి వచ్చాడు. అప్పటినుండి మద్యానికి బానిసై తరచూ గ్రామంలో తిరుగుతున్నాడు. సత్తయ్య పిల్లలు తల్లి పోచమ్మ తన పెద్ద కూతురు ఇంటి వద్ద అహ్మదీపూర్‌లో నివాసం ఉంటున్నారు. సత్తయ్య ఒక్కడే వడ్డేపల్లిలో నివాసం ఉంటున్నారు. సత్తయ్య తల్లి సోమవారం పెన్షన్ కోసం వడ్డేపల్లి గ్రామానికి వచ్చింది. కొడుకుని చూసి వెళ్తానని సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి కొడుకు సత్తయ్య తన రేకుల ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు రోజుల క్రితం ఉరివేసుకొని ఉండొచ్చని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.

ఆరోపణ చేయడం సరికాదు



నవతెలంగాణ - దౌల్తాబాద్

అసభ్యంగా ఆరోపణ చేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు పోతరాజు బిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ప్రెస్ క్లబ్ దౌల్తాబాద్ లో స్థానిక విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడారు. మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని పొలం పల్లి గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే అసమ్మతి నేతల సమావేశమని ప్రముఖ దినపత్రికల్లో వచ్చిన కథనాలు అవాస్తవమని ఆయన మండిపడ్డారు మేము మాజీ ఎమ్మెల్యే వాసురెడ్డి ఆరోగ్యం బాగాలేదంటే పరామర్శ జరిగిందన్నారు. పార్టీ కోసం విద్యార్థి దశ నుండి పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసమే నిరంతరంగా పనిచేస్తామన్నారు. కొంతమంది వ్యక్తులు ఇలాంటి అవాస్తమైన ఆరోపణ చేయడం సరికాదన్నారు. దుబ్బాక లో అసమ్మతి లేదు, తోటకూర లేదని ఆయన మండిపడ్డారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు సారధ్యంలోనే మేమంతా పనిచేస్తాం, ఆ వార్తలకు నాకు ఎటువంటి సంబంధం లేదు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు కుమ్మరి నర్సింలు, బిజెపి మండల అధ్యక్షుడు పోతరాజు కిషన్ ఉపాధ్యక్షులు గడ్డమీది స్వామి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నేతలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నేతలు సిద్దిపేట కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్, మర్కుక్ మండల అధ్యక్షులు బెండే మధు, మొర్సు కరుణాకర్ రెడ్డి గజ్వేల్ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళా టీచర్లకు సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

తొలి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మంగళవారం చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాళ్లు సుజాత, శైలజ,సావిత్రి, కవిత, సీఆర్పీ రజిని,పార్ట్ టైం స్కావెంజర్ భాగ్య లకు తోటి ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అంతకుముందు విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస రచన, పాటల పోటీలు నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు కవిత ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన యోగ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.

రామకోటి రామరాజుకు కళారత్న అవార్డు



నవ తెలంగాణ -గజ్వేల్

మహజన సాహిత్య అకాడమి రాష్ట్ర కన్వీనర్ కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన్ భవన్ లో సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు కళా రత్నం రాష్ట్రస్థాయి అవార్డుతో ఘనంగా సన్మానించారు. పాటల ఊపిరి, వాగ్గేయ కళాకారులు, కవి ఎమ్మెల్సీగోరటి వెంకన్న ,సతీష్ చందర్, ప్రముఖ కవి, జర్నలిస్ట్ , జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ నూరేళ్ళ సూజాత, ప్రొపెసర్ చేతుల మీదుగా అందజేశారు.

రాజవ్వ కుటుంబానికి సాయం



నవ తెలంగాణ-దుబ్బాక

అనారోగ్య కారణంతో మరణించిన దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 8 వ వార్డుకు చెందిన ఎర్వ రాజవ్వ కుటుంబానికి వార్డు కౌన్సిలర్ దుబ్బాక బాలకష్ణ గౌడ్ తనవంతుగా సాయాన్ని అందజేశాడు.మంగళవారం రాజవ్వ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగిందన్నారు.

షీ టీంపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఏఎస్ఐ లక్ష్మి ఆధ్వర్యంలో షీ టీంపై ప్రజలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాంపేట్ పోలీస్ స్టేషన్లో షీంటీం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు, బాలికలకు ఎవరైనా ఇబ్బందులు పెట్టినా, కళాశాల బాలికలను బాలురులెవరైనా ఇబ్బందులకు గురిచేసినా, వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అబ్దుల్ రజాక్, ఉప సర్పంచ్ బాబు, చల్మెడ సర్పంచ్ బాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్, ఆముద రాజు, మావురం రాజు, గరుగుల శ్రీనివాస్ రెడ్డి, శెట్టి రవీందర్, గరుగుల సుధాకర్, మ్యాకల రమేష్, గరుగుల బాబు, కొమ్మాట సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

వేద పాఠశాల విద్యార్థులకు రగ్గుల పంపిణి

రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి.చంద్రశేఖర్



నవతెలంగాణ-పెద్ద శంకరంకరంపేట

పెద్ద శంకరంపేటకు చెందిన రామాలయం అర్చకులు కీ.శే గుడి కృష్ణా చారి గారి జ్ఞాపకార్థం మంగళవారం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని శృంగేరి వేద పాఠశాలలో 70 మంది వేద విద్యార్థులకు చలికాలం సందర్భంగా రగ్గులు పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి. చంద్రశేఖర్, సంతోష్ కుమార్, వరలక్ష్మి, సరిత, కిరణ్మయి, శ్రీజ, శ్రీనాథ్, శ్రీనందన్, శ్రీచరణ్, సాయి రుత్విక్, భవేష్, వేద పండితులు సతీష్ శర్మ, సాయినాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు..

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-టేక్మాల్

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని అచ్చన్న పల్లి గ్రామంలో మంగళవారం ఉదయం 6 గంటలకు చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుండ్ల శ్రీకాంత్ (23)కు గొల్లగూడెం గ్రామానికి చెందిన మహేశ్వరితో వివాహం జరిగింది. వీరికి సంవత్సరంనర కూతురు ఉంది. గత సంవత్సరంలో భార్యాభర్తల మధ్యన మనస్పర్ధలు రావడంతో గొల్లగూడెంలోని తల్లిదండ్రుల వద్ద మహేశ్వరి ఉంటుంది. శ్రీకాంత్ వ్యవసాయ కూలీ పనులు చేస్తూ అచ్చనపల్లిలోనే ఉంటున్నాడు. మంగళవారం ఉదయం 6 గంటలకు తెల్లవారుజామున శ్రీకాంత్ ఇంటిలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీకాంత్ తల్లి గుండ్ల రుక్కమ్మ చుట్టుపక్కల వారితో కలిసి ఉరి వేసుకున్న కొడుకును కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు తెలియడంతో, టేక్మాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టేక్మాల్ ఎస్ఐ లింగం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాధితుడిని పరామర్శించిన బండారి గంగాధర్



నవతెలంగాణ-నర్సాపూర్

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట్ మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన శంబోని రాజకుమార్ గౌడ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ మంగళవారం సూరారం గ్రామానికి వెళ్లి రాజ్ కుమార్ గౌడ్‌ను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, రాము, నాగభూషణం తదితరులు ఉన్నారు.

ప్రాణం వదిలి మరో నలుగురికి ప్రాణదాతగా నిలిచిన బైండ్ల బాలమల్లు

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బైండ్ల బాలమల్లు గత 25 సంవత్సరాలుగా విద్యుత్తు ట్రాన్స్కోలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తు న్నాడు. ప్రస్తుతం రామాయంపేట మండలంలోని క్యాటాల పర్వత పూర్ గ్రామాలకు లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత వారం రోజుల క్రితం విధినిర్వహణలో అకస్మాత్తుగా బీపీ డౌన్ అయి అక్కడి కక్కడే కుప్పకూలిపోయాడు. అతనిని సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స చేస్తున్నారు. అతనికి బ్రెయిన్ డెడ్ అయ్యిందని డాక్టర్లు గత రెండు రోజుల క్రితం తెలపడంతో ఈయన బ్రతికున్న కష్టమే అన్న ఉద్దేశంతో ఆయన అవయవాలను దానం చేయడానికి డాక్టర్లు సూచించగా కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు బాలమల్లు అవయవాలను ఇవ్వడానికి సిద్ధమైనారు. బాలమల్లు అవయవాలు ఇవ్వడం వల్ల ఆయన ప్రాణం పోయినా మరో నలుగురికి తన అవయవాలు ప్రాణాలు పోసే గొప్ప దాతగా నిలిచాడని ప్రజలు అభివర్ణిస్తున్నారు. గ్రామంలోని ప్రజలు అతనిని కలుసుకుంటూ ప్రజలలో కలియ తిరిగే వాడన్నారు. అందరితో ప్రేమ, ఆప్యాయలతో ఉండేవాడని ఎవరిని మనసు నొప్పించేవాడు కాదన్నారు. విధినిర్వహణలో తూచా తప్పకుండా పాటిస్తూ అందరి మన్నన పొందేవాడ న్నారు. తాను పని చేస్తున్న సంస్థలో కూడా ప్రతి ఉద్యోగి తో కలిసి మెలిసి ఉంటూ ఎక్కడ కూడా లోటుపాట్లు జరగకుండా చూసుకునే వాడని తోటి ఉద్యోగులు తెలిపారు ఆయన మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



టీ బేస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రమేష్ నాయక్ సహకారంతో రూపొందించిన 2023 నూతన క్యాలెండర్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా బంజారా ఎంప్లాయి సేవా సంఘం ఉద్యోగులు ఆవిష్కరింపజేశారు అనంతరం తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పటాన్‌చెరులోని జీఎంఆర్ గార్డెన్‌లో సిల్వర్ జూబ్లీ కార్యక్రమం ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తున్నందున ఆ కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యేను తెలంగాణ బంజారా ఎంప్లాయి సేవా సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రమేష్ నాయక్, టీబేస్ జిల్లా అధ్యక్షులు రామచందర్ డివిజన్ అధ్యక్షుడు చెన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఎల్ గణేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భీమ్లా, నాయకులు పంతు రాజు బాల్య గిరిజన విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శివాజీ నాయక్ తదితరులు ఉన్నారు.

తపస్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చేగుంట



పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం తపస్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మిలు ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రమేష్ , ఆర్వి రామారావు, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వై. మాధవి , మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, రేఖ, సుధాకర్ రెడ్డి, రాజేశ్వర్, భవాని, శారద, పద్మజ, జి మాధవి, రాథోడ్ శంకర్ సింగ్,ఈశ్వరయ్య, సుమతి, యాదగిరి, శృతి, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి

నవతెలంగాణ-చేగుంట



అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన చేగుంట పోలీస్ స్టేషన్ పరిధి మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై ప్రకాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ కు చెందిన కుమ్మరి సత్తవ్వ (60), తన కుమార్తె రేణుకను మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామానికి చెందిన కుమ్మరి దత్తుతో వివాహం జరిపించింది. మూడు సంవత్సరాల క్రితం సత్తవ్వ భర్త బిక్షపతి మరణించాడు. అప్పటి నుంచి కుమార్తె రేణుక వద్ద సత్తవ్వ ఉంటూ జీవనం సాగిస్తుంది. అప్పుడప్పుడు ఇబ్రహీంపూర్ గ్రామానికి వచ్చి , పోతుండేది. మంగళవారం ఉదయం కిటికీకి ఉరేసుకొని మృతి చెందిన విషయం తెలుసుకున్న కుమారుడు స్వామి బొమ్మారం గ్రామానికి చేరుకొని ఘర్షణ పడ్డాడు. తన తల్లిది హత్య అని తల్లి మృతి చెందడానికి అక్క రేణుక, భావ దత్తులే కారణమని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు చేగుంట ఎస్ఐ ప్రకాష్ గౌడ్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-కొండపాక

గ్రామ పంచాయతీలకు విడుదలైన 15 ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించడంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద నిరసనకు పిలుపునివ్వడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కొండపాకలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. గ్రామపంచాయతీలకు వచ్చిన నిధులను దారిమళ్లించడం సరైంది కాదన్నారు. వెంటనే గ్రామపంచాయతీ అకౌంట్లలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున్, కోఆర్డినేటర్ చిరంజీవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పెరుగు తిరుపతి, వెంకట్ గౌడ్, మండల యువ నాయకులు, బ్రహ్మం, సిద్ది, అరిఫ్, బాబు, అడ్వకేట్ రాజు, మహేష్, శంబయ్య, ప్రభాస్, హరీష్, నరేష్, నర్సింలు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ లో నాగ్సాన్‌పల్లికి మొదటి బహుమతి

నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలో మంగళవారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ తెలుగు మీడియంలో నాగ్సాన్‌పల్లి పాఠశాల విద్యార్థులకు మొదటి, రెండవ బహుమతి దక్కినట్లు పాపన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిసింగ్ వెల్లడించారు. మండల పరిధిలోని 10 ఉన్నత పాఠశాలలకు సంబంధించిన 42 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా తెలుగు మీడియంలో నాగ్సాన్‌పల్లి ప్రథమ, ద్వితీయ స్థానం సాధించి బహుమతి గెలుచుకోగా, ఇంగ్లీష్ మీడియంలో మొదటి బహుమతి యూసుఫ్ పేట దక్కించుకోగా, రెండవ స్థానం కుర్తివాడ విద్యార్థులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు

నవతెలంగాణ -పాపన్నపేట : పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల అభివృద్ధికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేం దర్ రెడ్డి 1.75 కోట్ల నిధులు మంజూరీ చేసినట్లు పాపన్నపేట జెడ్పీటీసీ సభ్యురాలు షర్మిల శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ఆమె కృత జ్ఞతలు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా రూ.90 లక్షలు, (సి.డి.పి) నియోజకవర్గ అభివృద్ధి ప్రాజెక్టు కింద రూ.40 లక్షలు ,మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా రూ.40 లక్షలు, జెడ్పీ నిధుల ద్వారా ఐదు లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులు త్వరలో చేపట్టనున్నట్లు .ఎడ్పీటీసీ సభ్యురాలు వెల్లడించారు.

నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-కొండపాక



తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా 2023 సంవత్సర క్యాలెండర్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ ముజాబిల్ ఖాన్ చేతుల మీదుగా మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషంగా వుందని, జిల్లాలో పనీ చేస్తున్న ఉద్యోగులు అందరూ చాలా బాగా పని చేసి సిద్దిపేట జిల్లాను అన్ని రంగాల్లో ముందువరుసలో ఉంచుతున్నారని భవిష్యత్తులో కూడా ఇంకా బాగా పనిచేసి జిల్లాకు రాష్ట్రంలో మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, కార్యదర్శి విక్రమ్ రెడ్డి, సహా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వాక్ అహ్మద్,కేంద్ర కార్యవర్గ సభ్యులు నర్సింహులు, రాజశేఖర్ వర్మ, అజీమ్, వెంకటేశ్వర్లు, నరేష్,కష్ణ మూర్తి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నర్సిములు, అర్బన్ అధ్యక్షుడు శశిధర్ కార్యదర్శి పోతుల సత్యనారాయణ, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు,పవన్ కుమార్, ఆంజనేయులు, సుమన్, సాయి ,శ్రీకాంత్, శ్రీనివాస్ , వేణు, ఉపేందర్. కష్ణమూర్తి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి గ్రామంలో గ్రామంలోని మెడికల్ క్యాంపులో గుర్తించబడిన బాధితులకు మంగళవారం గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో మెడికల్ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, ఎంపీటీసీ స్రవంతి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి గ్రామంలో మంగళవారం కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఏన్సాన్‌పల్లి నుంచి కోమటి చెరువు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణం వలన రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని, రోడ్డు నిర్మాణ పనులకు సహకరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే నిర్మాణం పూర్తిచేసుకుని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ స్రవంతి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి బాబు తదితరు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-కొండపాక

రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును కొండపాక మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ మంగళవారం హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

నర్సరీ పనులను పరిశీలించిన ఏపీడి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి, పోతారం ఎస్ , రాముల పల్లి, మడద గ్రామాలలో మంగళవారం ఏపీడి ఓబులేష్ నర్సరీ పనులను పరిశీలించారు. మొక్కల పెంపకం పనులలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో టీఏ పరశురాములు, పంచాయతీ కార్యదర్శులు లలిత, వనిత, ఎల్లయ్య శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ సదానందం, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు బాలామృతం ప్యాకెట్ల పంపిణీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని జిల్లాలగడ్డ గ్రామంలో ఎంపీపీ లకావత్ మానస మంగళవారం గర్భిణీ స్త్రీలకు బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్‌సీడీ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావుడ్య స్వరూప లింగయ్య నాయక్, పంచాయతీ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు





నవతెలంగాణ-కొండపాక

పోలీస్ ఈవెంట్స్ పరీక్షలలో జరిగిన కార్యక్రమంలో సేవలు అందించిన 108 అంబులెన్స్ సిబ్బందికి సీపీ శ్వేత ప్రశంస పత్రాలు అందజేశారు. 108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలెట్ మల్లేష్‌లకు ప్రశంస పత్రాలు అందజేశారు.

విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- **ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**



నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్‌లు ఆరోపించారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు దేశంలో తొలి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉద్యమ ఆకాంక్షలకు, రాజ్యాంగానికి, ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానం (ఎన్ఇపి) లోపాలపుట్టని, దీని ద్వారా విద్యావ్యవస్థ పెను ప్రమాదంలో పడనుందన్నారు. దీని ద్వారా దేశంలో విద్యా కార్పొరేటికరణ, విద్యాకేంద్రీకరణ, విద్యాకాషాయికరణ చేయాలని చూస్తుందన్నారు. దానిలో భాగమే ఎంఫిల్, పీహెచ్డీ చేసే మైనారిటీ పరిశోధక విద్యార్థులకు మౌలానా ఆజాద్ పేరిట ఇచ్చే ఉపకార వేతనాలను రద్దు చేసారని ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు మంద పవన్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం మైనారిటీలకు ఉన్నత విద్య దూరం చేయడానికే మోడీ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మోడీ అధికారంలోకి వచ్చాక దళితులు, మహిళలు, గిరిజనులు, మైనారిటీల పట్ల వివక్ష చూపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మొత్తం 26065 ప్రభుత్వ పాఠశాలలు ఉంటే మన ఊరు-మన బడి, మన బస్తి-మన బడి కార్యక్రమంలో 9123 పాఠశాలలు చేర్చి 1000 పాఠశాలలను కూడా ఎంపిక చేయలేదన్నారు. అదేవిధంగా రూ.3497 కోట్లు ఇస్తామని రూ.100కోట్లే ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం పేరు గొప్ప ఆచరణ శూన్యమని అన్నారు. జూనియర్ కళాశాలలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మధ్యాహ్న భోజన పథకం హామీ ఇంకా అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యలో 20,519 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిలో 22 జిల్లాల్లో సైతం విద్యాధికారులు లేరని, కళాశాల విద్యాలో 7550 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు, యూనివర్సిటీలల్లో 2560 టీచింగ్, 3,000 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.3850 వేల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్దన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగెం మధు, జిల్లా అధ్యక్షుడు చిట్యాల శేఖర్, నాయకులు రామగళ్ల నరేష్, పూజిత, వర్శిని, మాజీ నాయకులు వేల్పుల శ్రీనివాస్, బెక్కంటి సంపత్, బోనగిరి శ్రావణ్, మిట్టపల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే



- **ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు**

నవతెలంగాణ-రాయపోల్ : భారతదేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి చదువుల తల్లి సావిత్రిబాయి 192 వ జయంతిని రాయపోల్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు మాట్లాడుతూ పూర్వ కాలంలో భారతదేశంలో వంటింటికి మాత్రమే పరిమితమైన మహిళలను అంతరిక్షానికి కూడా వెళ్ళగలిగే స్థాయికి ఎదిగారంటే అది పూర్తిగా సావిత్రిబాయి పూలే కృషి అని పేర్కొన్నారు. మహిళలకు చదువు నిరాకరించిన రోజులలో అగ్రకుల వర్గాల నుంచి ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ పట్టుదలతో భర్త జ్యోతిరావు పూలే సహాయంతో విద్య నేర్చుకొని, ఉపాధ్యాయురాలుగా శిక్షణ పొంది 1848 సంవత్సరంలోనే పూణేలో బడుగు, బలహీనవర్గాల మహిళల కోసం మొట్ట మొదటి ఉచిత పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. ఇలా ఆమె జీవిత కాలంలో మొత్తం మహిళల కోసం 52 పాఠశాలను ఏర్పాటు చేసి, ఉచితంగా విద్యను బోధించారన్నారు. దళిత, బహుజన మహిళలు చైతన్యవంతం కావడం కోసం జీవితాంతం పోరాటం చేసిన గొప్ప సంఘసేవకురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి నేటి మహిళా సమాజానికి ఆదర్శప్రాయంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి ఉషనగళ్ళ శ్రీనివాస్, కోశాధికారి ఊషనగల్ల నర్సింలు, సభ్యులు కనుక స్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక : ప్రతి మహిళ విద్యనభ్యసించాలన్న సంకల్పంతో పెత్తందార్ల నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ సావిత్రిబాయి పూలే చూపిన పోరాట పటిమను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న మహారాజ్ అన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని పురవీధుల గుండా తిరుగుతూ ప్రధాన కూడళ్ల వద్ద సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలను డీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు స్వామి, ఎస్టీ సంఘం నాయకులు ఫిరాజీ నాయక్, లోకేష్, ప్రవీణ్, నవీన్, అఖిల్, సదానందం ఉన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్ : మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో మంగళవారం సావిత్రిబాయి పులే 192వ జన్మదిన వేడుకలను బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పులే మన సమాజానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. స్త్రీల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి వల్ల స్త్రీలకి సమాన భాగంగా విద్యను హక్కుగా పరిచయం చేస్తూ దేశ చరిత్రను మలుపు తిప్పిన ఘనత, గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల అధ్యక్షులు నల్కా నర్సింలు , ప్రధాన కార్యదర్శి శ్రీరాముల, సుధాకర్, గ్రామ అధ్యక్షులు కర్రల్లో దయాకర్, మండల కార్యదర్శి ఉడుత స్వామి, నియోజకవర్గ ఇంచార్జి అనాజిపుర్ , సంజీవులు , రాయాపొల్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల వ్యాప్తంగా చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మునిగడప, తిగుల్, అక్షర పాఠశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల జగదేవపూర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వృక్షశాస్త్ర అధ్యాపకులు మోహన్ దాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బానోతు రాజన్న మాట్లాడుతూ నేటి యువత సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. మునిగడప ప్రభుత్వ పాఠశాలలో నాయకులు మరాఠీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులకు శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిగడప సర్పంచ్ బాల్ లక్ష్మీ ఐలయ్య, మల్లేశం, చంద్రమౌళి, డీడబ్ల్యుజేఎస్ ప్రచార కార్యదర్శి రామస్వామి, సభ్యులు భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహీం, పీఆర్టియు జిల్లా అధ్యక్షుడు శశిధర్, కళాశాల సిబ్బంది అధ్యాపకులు శ్రీనివాస్ శ్రీధర్ శ్రీనివాస్, రాజు, దాస్ సతీష్ స్వామి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.









నవతెలంగాణ-తొగుట : సావిత్రి బాయి పూలే విప్లవ యోధురాలని కేరింగ్ సిటీజేన్స్ కలెక్టివ్ జిల్లా అధ్యక్షుడు సుకూరి ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఘనపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీసీసీ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలే 192 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రి భాయ్ పూలే విప్లవ యోధురాలు, విద్యా ప్రధాత, క్రాంతి జ్యోతి చదువుల తల్లి సరస్వతి అని కొనియాడారు. నేడు అందరి ఆడవాళ్ళ చదు వులకు నిలువెత్తు నిదర్శనం అమ్మ సావిత్రి బాయ్ పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు యాద గిరి, ఇందిరా, శేఖర్, విష్ణు లింగం, రాజు, సీసీసీ బందం శ్వేతా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఎంఈఓ బండి నర్సమ్మ పీఆర్‌టీయూ టీఎస్ శాఖ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మురికి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి త్యాగరాజు రాష్ట్ర, జిల్లా బాధ్యులు, మండల నాయకులు, సీఆర్‌పీలు సంఘ బాధ్యులు అది జగన్, చిందం రాజయ్య, రాజేందర్, వేణుగోపాల్, నిర్మల, మహేష్, ప్రభాకర్, శ్రీనివాస్, శ్రీధర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అనారోగ్యంతో మతి చెందాడు. మంత్రి హరీశ్‌రావు ఆదేశం మేరకు మతుని కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు మాజీ ఎంపీటీసీ పురమాండ్ల గాలవ్వ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధిరాములు ఉపసర్పంచ్ విష్ణు గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరసింహులు కో-ఆపరేటివ్ డైరెక్టర్ యాదగిరి, మాజీ ఎంపీటీసీ రాజా గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం



నవతెలంగాణ-చేర్యాల

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన బియ్య శ్రీనివాస్‌కు మంజూరు అయిన రూ.22 వేల చెక్కును మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు యాట భిక్షపతి,తుమ్మలపల్లి అంజయ్య పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్‌కు ఘన స్వాగతం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామ ఆరోగ్య ఉప కేంద్రానికి హుస్నాబాద్ శాసన సభ్యులు వోడితల సతీష్‌కుమార్ సహకారంతో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్‌రెడ్డి మంగళవారం వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్య రక్షణ కోసమే సమీకృత మార్కెట్

- సిద్దిపేట సమీకృత మార్కెట్‌ను సందర్శించిన
- ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం

నవతెలంగాణ-సిద్దిపేట

భవిష్యత్ సిద్దిపేటను దృష్టిలో పెట్టుకుని ప్రజల ఆరోగ్య రక్షణకై సిద్దిపేట వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్‌ను ఆదర్శం అని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ఆ బృందం ప్రతినిధులు సందర్శించారు. సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ విజిత వేణుగోపాల్ రెడ్డి, పాలకమండలి సభ్యులతో కలిసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట మార్కెట్ యార్డ్ అద్భుతంగా ఉందని, మోడల్‌గా నిర్మించారనీ, ఇక్కడి సౌకర్యాలు, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత చాలా బాగా ఉందన్నారు. మంత్రి హరీశ్‌రావు ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించారన్నారు.



భవిష్యత్ ప్రజల ఆరోగ్య రక్షణకు తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం భేష్ అని బృందం సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో బృందం ప్రతినిధులు వికాస్ మిశ్రా , విజయ్ కుమార్, జ్యోతిర్మయి, ఎంఏ కలీల్, ధర్మేంద్ర , కృష్ణ మూర్తి, నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, దరిపల్లి శ్రీను, చైతన్య, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు పొలంలో శివలింగం, నాగదేవత విగ్రహాలు లభ్యం

- విగ్రహాలకు అభిషేకం,
- వందల సంఖ్యలో హాజరైన భక్తులు, సహపంక్తి భోజనం
- తవ్వకాల్లో బయటపడ్డ విగ్రహాలు
- విగ్రహాలకు అభిషేకం చేస్తున్న పూజారి, ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం రంగాదం పల్లి, బొగ్గులోని బండ గ్రామాల మధ్య రాజశేఖర్ రెడ్డి అనే రైతు పొలంలో పురాతన నాగదేవత, శివలింగ స్వయంభూ విగ్రహాలు బయటపడ్డాయి. రైతు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా ఇంట్లో అనారోగ్యంతో ఉండడంతో ఒక స్వామీజీ దగ్గరికి వెళ్లి కలిస్తే మీ పంట పొలంలో పురాతన విగ్రహాలు ఉన్నాయని తవ్వి వాటిని బయటికి తీసి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పడంతో అక్కడికి వెళ్లి తవ్వగా విగ్రహాలు బయటపడ్డట్టు తెలిపారు. విగ్రహాలకు మంగళవారం కుంకుమార్చన, అభిషేకం నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వయంభూగా



విగ్రహాలు వెలిశాయని తవ్వకాల్లో బయటపడ్డాయని తెలియడంతో చుట్టుపక్కల నుంచి వందల సంఖ్యలో భక్తులు హాజరై దర్శించుకున్నారు. త్వరలోనే గుడికట్టి విగ్రహ ప్రతిష్ఠన చేస్తామని రైతు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, ఎంపీటీసీ బోనాల రంగం, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి టీఎల్ఎం మేళ

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ యూపీఎస్ పాఠశాలలో టీఎల్ఎం మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తయారుచేసిన టీఎల్ఎంను ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. ఇవి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు తోడ్పడతాయని ఆయన తెలిపారు జిల్లా స్థాయిలో ప్రతి సబ్జెక్టు నుంచి మూడు చొప్పున ఎంపిక చేసి పంపిస్తారని ఆయన తెలిపారు ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులకు ఉపయోగపడతాయని ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల



తల్లిదండ్రులకు విస్వసనీయత పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భూపతి, సర్పంచ్ బొల్లు కృష్ణవేణి, చంద్రమౌళి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ మేక సంతోష్ కుమార్, మద్దూరు సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఎంఎన్ఓ శ్రావణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుడిసె అంజయ్య పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి

నవతెలంగాణ-కొండపాక

సావిత్రిబాయి పూలే జన్మదినం వేడుకలను కొండపాక మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండపాక, ఖమ్మం



పల్లి, కుకునూరు పల్లి, దుద్దెడ రవీంద్ర నగర్ తదితర గ్రామాల్లో నాయకులు పాఠశాలలో ఉపాధ్యాయులు సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఖమ్మం పల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య సర్పంచ్ లింగారావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో సావిత్రి బాయి పూలే జయంతిని, మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో పూలే, సావిత్రి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి నాయకులు, తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన తోటి కార్మికులు

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రంలో దౌల్తాబాద్‌లో ఇటీవల పారిశుద్ధ కార్మికుడు అల్వాల శ్రీనివాస్ మతి చెందిన విషయం తెలిసిందే. మండలంలో పనిచేస్తున్న కొంతమంది తోటి పారిశుధ్య కార్మిక బృందం మంగళవారం పరామర్శించి కుటుంబానికి 50 కేజీల సన్నబియ్యాన్ని అందజేశారు. ఈ



కార్యక్రమంలో బాలరాజ్, నాగరాజు, రాములు, ఎల్లం, పఠాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధికి సహకరించాలి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ బాల నరసింహులు అన్నారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి శివారులోని రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయి. దాతల సహకారంతో ఆలయం వద్ద విశ్రాంతి గదులతో పాటుగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఏర్పాట్లను చేశారు. ఆలయం వద్ద మరిన్ని అభివద్ధి పనులు చేయడానికి దాతలు సహకరించాలని స్థానిక సర్పంచ్ బాల్ నరసింహులు కోరారు. పురాతన ఆలయంతో పాటు భక్తులు ఎంతగానో విశ్వసించే ఎల్లమ్మ ఆలయం వద్దకు ప్రతిరోజు వందలాది భక్తులు రావడం జరుగుతుందని తెలిపారు. కోరిన కోరికలు తీర్చడంతోపాటు కొంగుబంగారంగా నిలిచే ఎల్లమ్మ ఆలయ అభివద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేశం, లచ్చయ్య, యాదగిరి, సత్య గౌడ్, బాబు, స్వామి పలువురు పాల్గొన్నారు.